Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను
వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 246 | హైదరాబాద్ | సోమవారం 20 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# స్పెయిన్‌దే ప్రపంచకప్

## ఫుట్‌బాల్ ఫైనల్లో అర్జెంటీనాపై 1-0 తో విజయం



న్యూజెర్సీ: ప్రతిష్ఠాత్మక ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో ఆద్యంతం నిలకడగా ఆడిన జట్టే విజేతగా నిలిచింది. వరుసగా రెండో కప్పు గెలవాలన్న అర్జెంటీనా ఆశలకు గండికొడుతూ.. తమ ఖాతాలో రెండో ట్రోఫీని జమ చేసుకుంది స్పెయిన్. భారత కాలమానం ప్రకారం సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ముగిసిన ఫైనల్లో స్పెయిన్ 1-0తో అర్జెంటీనాను ఓడించింది. నిర్ణీత 90 నిమిషాల్లో ఇరు జట్లు గోల్ కొట్టకపోవడంతో మ్యాచ్ అదనపు సమయానికి మళ్లగా.. 106వ నిమిషంలో ఫెరాన్ టోరెస్ అద్భుత గోల్‌తో స్పెయిన్‌కు చిరస్మరణీయ విజయాన్నందించాడు. పెడ్రో పోరో క్రాస్‌ను నికో విలియమ్స్ తలతో టోరెస్ వైపు మళ్లించగా.. అతను అర్జెంటీనా గోల్‌కీపర్ ఎమిలియానో మార్టినెజ్‌కు అందకుండా నెట్లోకి బంతిని పంపించి స్పెయిన్‌ను సంబరాల్లో ముంచెత్తాడు. సెమీస్‌లో ఫ్రాన్స్ లాంటి మేటి జట్టును మట్టికరిపించిన స్పెయిన్.. ఫైనల్లోనూ పక్కా ప్రణాళికలతో ఆడి విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచి ఆధిపత్యం ఆ జట్టుదే. ఎడతెరపి లేకుండా స్పెయిన్ చేసిన గోల్ దాడులను ఎమిలియానో గొప్పగా అడ్డుకున్నాడు. అతను పదికి పైగానే గోల్ ప్రయత్నాలను ఆపాడు. ఈసారి టోర్నీ మొత్తంలో

- మిగతా 2వ పేజీలో



# ఇరాన్‌పై అమెరికా దాడి

### జోర్డాన్‌లో సైనికుల మరణానికి ప్రతీకారం
### వరుసగా ఎనిమిదో రాత్రి డ్రోన్లు, క్షిపణుల ప్రయోగం
### హోర్ముజ్‌లోని టెహ్రాన్ స్థావరాలపై దాడి
### కువైట్, జోర్డాన్‌లోని ఇరాన్ ప్రతీకార దాడులు

దుబాయ్/టెహ్రాన్, జూలై 19: జోర్డాన్‌లో అమెరికా సైనికుల మరణానికి కారణమైన దాడికి ప్రతీకారంగా ఇరాన్ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్స్‌ను లక్ష్యంగా చేసుకుంది. ఇరాన్‌పై తమ తాజా వైమానిక దాడులను ముగించినట్లు అమెరికా సైన్యం ఆదివారం తెలిపింది. ఇది వరుసుగా ఎనిమిదో రాత్రి నిర్వహించిన దాడి అని అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొంది. జోర్డాన్‌లో అమెరికా సైనికులపై దాడి చేసిన ఐఆర్‌జీసీ బలగాలను దెబ్బ తీయడమే

- మిగతా 2వ పేజీలో



# జపాన్‌లో సింధోదయం

### ఫైనల్లో యమగూచిపై విజయం
### రెండేళ్ల తర్వాత టైటిల్ సొంతం

టోక్యో: ప్రతి టోర్నీలో బరిలో దిగడం, ఒకటి లేదా రెండు రౌండ్లు దాటడం, తిరిగి ఇంటిముఖం పట్టడం.. రెండేళ్లుగా స్టార్ షట్లర్ పి.వి.సింధు ప్రయాణమిది. ఈ ఫామ్‌తో 2028 ఒలింపిక్స్ వరకూ కొనసాగుతుందా అన్న సందేహాలు కలుగుతున్న సమయంలో.. తనలో ఛాంపియన్ ఆట ఇంకా ఉందని చాటుతూ ఈ తెలుగమ్మాయి జపాన్ ఓపెన్‌లో చరిత్రాత్మక విజయాన్ని అందుకుంది. ఆదివారం ఉత్కంఠభరితంగా సాగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో 31 ఏళ్ల సింధు 21-17, 21-17తో ప్రపంచ మూడో ర్యాంకర్ అకానె యమగూచి (జపాన్)ని ఓడించింది. ఈ టైటిల్ చేజిక్కించుకున్న తొలి భారత

- మిగతా 2వ పేజీలో





# నీళ్లెత్తి పోయండి!

- కేసీఆర్‌ను తిట్టిపోయటం కాదు
- గోదావరి జలాలను ఎత్తిపోస్తేనే పొలాలు తడుస్తాయి
- కరువుకు నీళ్లే పరిష్కారం.. విమర్శలు కాదు: మాజీమంత్రి హరీశ్
- చిన్నకోడూరు రైతుల మహా పాదయాత్రకు సంఘీభావం

సిద్దిపేట, జూలై 19: కేసీఆర్‌ను తిట్టిపోస్తే నీళ్లు రావని, గోదావరి జలాలను ఎత్తిపోస్తేనే రైతుల పొలా లు తడుస్తాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలోని రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్లకు గోదావరి జలాలను ఎత్తిపో యాలని డిమాండ్ చేస్తూ చిన్నకోడూరు మండల రైతులు ఆదివారం నిర్వహించిన మహా పాదయాత్రకు ఆయన సంఘీభావం తెలిపారు. 15 కిలో మీటర్ల మేర సాగిన పాదయాత్రలో వేలాది మంది రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. మహా పాదయాత్ర బీఆర్‌ఎస్ కార్యక్రమం కాదని.. రంగ నాయకసాగర్, అనంతగిరి రిజర్వాయర్ల ఆయకట్టు రైతులే స్వచ్ఛందంగా నిర్వహించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నీటి కరువు, ఎరువుల కొరత, సంక్షేమ పథకాల అమలులో లోపాలు, అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతుందని ఆరోపించారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోసి రంగనాయకసాగర్ సహా రిజర్వాయర్లను నింపడంతో రైతులకు రెండు పంటలకు నీరు అందిందన్నారు. రైతులు ఫోన్ చేస్తే కాలువ గేట్లు తెరిచి సాగునీరు విడుదల చేసిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు.ప్రస్తుతం కాళేశ్వరం పంపులను ప్రారంభించకుండా గోదావరి జలాలను దిగువకు వదిలేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు మేలు జరగాలంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయ విమర్శలను పక్కనపెట్టి సాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని కోరారు.

### రైతుల కోసం దేనికైనా సిద్ధం

రైతుల కోసం తాను ఎలాంటి

- మిగతా 2వ పేజీలో



# ఉత్తరాదిన వర్ష బీభత్సం

### కశ్మీర్, ఉత్తరాఖండ్, నాగాల్యాండ్‌లో భారీ వర్షాలు
### 23 మంది మృతి, పలువురు గల్లంతు
### ఆకస్మిక వరదలు, విరిగి పడుతున్న కొండచరియలు

శ్రీనగర్, జూలై 19: ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాలలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆకస్మిక వరదలు, పిడుగులు పడడం, కొండచరియలు విరిగిపడటంతో ఆయా రాష్ట్రాల్లో 23 మంది మృతి చెందగా పలువురు గల్లంతయ్యారు. జమ్మూకశ్మీర్‌లోని రాజౌరి, పూంచ్‌లో 11మంది, నాగాలాండ్‌లో 8, ఉత్తరాఖండ్‌లో ఇద్దరు, చత్తీస్‌గఢ్‌లో ఇద్దరు మృతి చెందారు. జమ్మూకశ్మీర్‌లోని రాజౌరి, పూంచ్‌లో కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు సంభవించి ఆదివారం వరకు 11 మంది మృతి

- మిగతా 2వ పేజీలో



# బీఆర్‌ఎస్‌కు మల్లారెడ్డి గుడ్‌బై?

### కార్యక్రమాలకు హాజరుకాని మేడ్చల్ ఎమ్మెల్యే
### 18న ఘట్‌కేసర్‌లో సీఎం సభకు హాజరు
### కేసీఆర్ కుటుంబంపై రేవంత్ విమర్శలు
### సభ ముగిశాకైనా ఖండించని మాజీ మంత్రి
### సోషల్ మీడియాలో బీఆర్‌ఎస్ శ్రేణుల ఫైర్
### పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్
### మల్లన్నా.. మౌనమేల?: క్రిశాంక్ ప్రశ్న

హైదరాబాద్/మేడ్చల్/మేడ్చల్ టౌన్, జూలై 19 : బీఆర్‌ఎస్ కీలక నేత, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.. ఆ పార్టీని వీడతారంటూ కొన్నాళ్లుగా జరుగుతున్న చర్చ తాజాగా ఊపందుకుంది. కొంతకాలంగా బీఆర్‌ఎస్ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న మల్లారెడ్డి.. ఈ నెల 18న ఘట్‌కేసర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సభకు హాజరు కావడమే ఇందుకు కారణం. అంతేకాదు..

- మిగతా 2వ పేజీలో

# ఆందోళన వద్దు.. అప్రమత్తంగా ఉండాలి

### థాయ్‌లాండ్, సింగపూర్‌లలో వ్యాప్తిలో ఉన్న కొవిడ్ వేరియంటే మన దేశంలోనూ ఉంది
### గుంపులుగా ఉండే ప్రదేశాల్లో మాస్క్‌లు ధరించండి
### ఫ్లూ ఉన్నవారు మిగతావారికి దూరంగా ఉండాలి
### ప్రజలకు సూచిస్తున్న శాస్త్రవేత్తలు

హైదరాబాద్: 'దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. కొత్తది లేదా ప్రమాదకర వేరియంట్ వచ్చినట్లు ఆధారాల్లేవు' అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. థాయ్‌లాండ్, సింగపూర్ వంటి ఇతర దేశాల్లో వ్యాప్తి చెందుతున్న వేరియంటే మన దేశంలో కూడా ఉందని అంటున్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని వారాల్లో కొవిడ్ కేసులతో నలుగురు చనిపోయారు. చనిపోయినవారు ఇతర తీవ్రమైన

- మిగతా 2వ పేజీలో

## ఆగస్టు 3 వరకు

# గాంధీ భవన్‌కు రావొద్దు

### కొందరు హైదరాబాద్‌లో కూర్చొని సర్‌పై పనిచేయడం లేదు
### అర్హులైనవారి ఓట్లను కాపాడేందుకు పార్టీ నేతలు గట్టిగా పనిచేయాలి
### ఇన్‌ఛార్జి మంత్రులు ఈ కార్యక్రమాన్ని పూర్తిగా పర్యవేక్షించాలి
### అన్నింటికీ వారిదే బాధ్యత
### కాంగ్రెస్ శ్రేణులతో జూమ్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: కార్పొరేషన్ ఛైర్మన్, పార్టీ కమిటీల్లో పదవులు కావాలని గాంధీభవన్ చుట్టూ తిరగొద్దని, వాటి కోసం వచ్చే వారికి అపాయింట్‌మెంట్లు కూడా ఇవ్వవద్దని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'సర్ గడువును ఎన్నికల కమిషన్ వచ్చే నెల 3 వరకు పొడిగించింది. దీనిని ఒక అవకాశంగా తీసుకుని అర్హులైనవారి ఓట్లను కాపాడేందుకు పార్టీ నేతలు గట్టిగా పనిచేయాలి. ఆగస్టు 3 వరకు నాయకులెవరూ గాంధీభవన్‌కు రావద్దు. అందరూ పూర్తిగా క్షేత్రస్థాయిలో ఉండాలి. హైదరాబాద్ చుట్టూ తిరుగుతామంటే కుదరదు. వచ్చే పది రోజులు ఎన్నికల ప్రచారం తరహాలో నియోజకవర్గాల్లో పర్యటించాలి' అని నిర్దేశించారు. సర్‌పై పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, అనుసరించాల్సిన వ్యూహంపై ఆదివారం జూమ్ ద్వారా పార్టీ నేతలతో సీఎం మాట్లాడారు. "ఈ అంశంపై పార్టీ ఆధ్వర్యంలో మొత్తం 119 నియోజకవర్గాల్లో 489 సమావేశాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో బాగా వెనుకబడిన నియోజకవర్గాల్లో ఇప్పటికైనా నేతలు

- మిగతా 2వ పేజీలో

# నీళ్లెత్తి పోయండి!

(మొదటి పేజీ తరువాయి)

త్యాగానికైనా సిద్ధమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే మోటార్లు ప్రారంభించి నీటిని ఎత్తిపోయకపోతే రైతుల ఉద్యమాన్ని మరింత విస్తరిస్తామని హెచ్చరించారు. చిన్నకోడూరు పాదయాత్రతో ప్రారంభమైన ఈ ఉద్యమం ఇంతటితో ఆగదని, ఇతర మండలాలకు కూడా వ్యాప్తి చెందుతుందన్నారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమా అమలు హామీలను ప్రభుత్వం పూర్తిగా నెరవేర్చలేదన్నారు. ఎరువుల కొరత, విద్యుత్ అంతరాయాలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. యూరియా యాప్‌లు ప్రవేశపెట్టడం కంటే రైతులకు అందుబాటులో ఎరువులు ఉంచి తే రైతులకు సౌకర్యంగా ఉంటుందని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయాలకు తావివ్వకుండా, శాస్త్రీయంగా అందుబాటులో ఉన్న గోదావరి జలాలను ఎత్తిపోసి రిజర్వాయర్లను నింపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కరవు నుంచి రైతులను కాపాడాలనే లక్ష్యంతోనే ఈ పోరాటం మొదలైందని స్పష్టం చేశారు.

# స్పెయిన్‌దే ప్రపంచకప్

(మొదటి పేజీ తరువాయి)

స్పెయిన్ ఒకే ఒక్క గోల్ ఇవ్వడం విశేషం. ఆ జట్టు ఇంతకుముందు 2010లో ప్రపంచకప్ గెలిచింది. అర్జెంటీనా మూడుసార్లు (1978, 1986, 2022) విజేతగా నిలిచింది. న్యూయార్క్-న్యూజెర్సీ స్టేడియంలో జరిగిన ప్రపంచకప్ ఫైనల్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన సతీమణి మెలానియా, ఫిఫా అధ్యక్షుడు గియాని ఇన్‌ఫాంటినో, హాలీవుడ్ సూపర్ స్టార్ టామ్ క్రూజ్ సహా ఎంతోమంది ప్రముఖులు హాజరయ్యారు. మరోవైపు మూడో స్థానం కోసం జరిగిన పోరులో ఇంగ్లాండ్ 6-4తో ఫ్రాన్స్‌పై విజయం సాధించింది. బుకాయో సకా హ్యాట్రిక్ (37, 45o1, 87వ నిమిషాల్లో) గోల్స్‌తో ఇంగ్లిష్ జట్టును గెలిపించాడు.

# ఆందోళన వద్దు.. అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు అని అక్కడి వైద్యులు చెబుతున్నారు. ఈ కొవిడ్ కేసులకు, సింగపూర్‌లో ప్రస్తుతం నమోదవుతున్న కేసులకు ప్రధానంగా ఒమిక్రాన్ ఆర్ఎఫ్.5 వేరియంటే కారణం అని చెబుతున్నారు. ఒమిక్రాన్ లక్షణాలైన గొంతునొప్పి, దగ్గు, జ్వరం, తలనొప్పి, అలసట, ముక్కుకారడం వంటి సాధారణ ఫ్లూ తరహా లక్షణాలే వీటిలోనూ కన్పిస్తున్నాయని వివరిస్తున్నారు. ప్రస్తుతానికి భయపడాల్సిన పని లేకపోయినా.. గుంపులుగా ఉండే ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని, ఫ్లూ ఉన్నవారు మిగతా వారికి దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచిస్తున్నారు.

# జపాన్‌లో సింధోదయం

(మొదటి పేజీ తరువాయి)

షట్లర్‌గా సింధు ఘనత సాధించింది. 2019లో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ తర్వాత ఆమెకు ఇదే అతిపెద్ద విజయం. చివరగా 2024లో సయ్యద్ మోదీ అంతర్జాతీయ టోర్నీలో సింధు టైటిల్ నెగ్గింది. ఫైనల్లో సింధు దూకుడు ప్రదర్శించింది. స్మాష్‌లతో ప్రత్యర్థిపై విరుచుకుపడింది. ఆరంభం నుంచి ఆధిక్యంలో సాగిన సింధు ప్రత్యర్థి పుంజుకునే ప్రయత్నం చేసిన ప్రతిసారి ఆట వేగాన్ని పెంచుతూ పాయింట్లు సాధించింది. రెండు గేమ్‌ల్లోనూ యమగూచి పోటీ ఇచ్చినా.. కీలక సమయాల్లో తడబడడంతో టైటిల్ సింధు సొంతమైంది.

## ఆగస్టు 3 వరకు

# గాంధీ భవన్‌కు రావొద్దు

(మొదటి పేజీ తరువాయి)

స్పందించాలి. కొందరు నాయకులు హైదరాబాద్‌లో కూర్చొంటున్నారు. క్షేత్ర స్థాయికి వెళ్లి పనిచేయడం లేదు. సోమవారం పదిమంది ఇన్‌ఛార్జి మంత్రులు వారివారి జిల్లాల్లో సర్‌పై సమీక్ష నిర్వహిస్తారు. ఎంపీలు పార్లమెంట్ సమావేశాల్లో ఉన్నా కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు జరపాలి. ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న చోట వారు పనిచేయకపోతే కఠినంగా వ్యవహరిస్తాం. సర్‌పై పర్యవేక్షణకు కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా ఉన్న వారు ఎప్పటికప్పుడు కిందిస్థాయి నేతలతో సమన్వయం చేసుకోవాలి.

### 30న మళ్లీ పూర్తి స్థాయి సమీక్ష

ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, కార్పొరేషన్ ఛైర్మన్లు.. బీఎల్ఏల నివేదికలను పరిశీలించాలి. కేవలం బీఎల్‌వో నివేదిక మీద మాత్రమే ఆధారపడితే కఠిన చర్యలు ఉంటాయి. బీఎల్ఏలను నాయకులు సమర్థంగా ఉపయోగించుకోవాలి. బీఎల్ఏలు, బీఎల్‌వోల నివేదికలను గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన బృందం ఎప్పటికప్పుడు పరిశీలించాలి. ఇన్‌ఛార్జి మంత్రులు వారివారి జిల్లాల్లో సర్ తీరును పూర్తిగా పర్యవేక్షించాల్సిందే. అన్నింటికీ వారిదే బాధ్యత. ఈ నెల 30న మళ్లీ పూర్తి స్థాయి సమీక్ష నిర్వహిస్తాం. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు తీసుకుంటాం. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరింత బాధ్యత తీసుకుని మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌ఛార్జులతో మాట్లాడాలి. ప్రతి ఒక్కరూ సీరియస్‌గా దృష్టి సారించాలి” అని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

### చిన్న నిర్లక్ష్యాన్ని కూడా సహించేది లేదు

మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. “సర్ ప్రక్రియ పార్టీకి చాలా కీలకమైనది. చిన్న నిర్లక్ష్యాన్ని కూడా సహించేది లేదు. నాయకులందరూ వారివారి నియోజకవర్గాలలో దీనిపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు.. బీఎల్ఏలకు సహకారం అందించాలి. ఇతర రాష్ట్రాలలో సర్ వల్ల జరిగిన నష్టాలను గుర్తించి ఇక్కడ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా నష్టపోవద్దు. బాగా పనిచేసే 100 మంది బీఎల్ఏలకు రాహుల్ గాంధీని కలిసి ఫొటో దిగే అవకాశం కల్పిస్తాం” అని చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, సమన్వయకర్తలు జూమ్ సమావేశంలో పాల్గొన్నారు.

### ‘ఫిఫా’లో ఒక విజన్ ఉంది: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: ఫిఫా ప్రపంచ కప్‌కు మద్దతు ఇవ్వడం వెనుక లోతైన ఉద్దేశం, ఒక విజన్ ఉందని ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ‘ఎక్స్’లో పేర్కొన్నారు. “ఎప్పటికైనా భారత ఫుట్‌బాల్ జట్టు వరల్డ్ కప్ ఫైనల్స్ ఆడటమే కాకుండా, దానికి ఆతిథ్యం కూడా ఇస్తుందని నేను బలంగా నమ్ముతున్నా. ఆ ఫుట్‌బాల్ జట్టులో భవిష్యత్తు ఆటగాళ్లలో తెలంగాణ నుంచే చాలామంది ఉంటారు. నేను క్రీడలను, ముఖ్యంగా ఫుట్‌బాల్‌ను ప్రాణంగా ప్రేమిస్తా” అని తెలిపారు.

# ఉత్తరాదిన వర్ష బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

చెందగా, పలువురు గల్లంతయ్యారు. రాజౌరిలో ఉన్న అన్ని ప్రధాన నదులు ఉప్పొంగి ప్రమాదస్థాయిలో ప్రవహిస్తున్నాయి. తీర ప్రాంతవాసులు వందలాది మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పూంచ్‌లో భారీ వర్షం కారణంగా ఒక ఇల్లు కూలి 9 మంది మృతి చెందారు. రాజౌరిలో కొండచరియలు విరిగిపడటంతో ఇద్దరు మృతి చెందగా, పలువురి ఆచూకీ గల్లంతయ్యింది. సహాయక బృందాలు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. హవేలీ ప్రాంతంలో ఏడు ఇళ్లు కూలిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో గత 24 గంటల్లో రియాసిలో 106 మి.మీ, రాజౌరిలో 103, ఉదంపూర్‌లో 101.6, కత్రాలో 85, పూంచ్‌లో 77, బటోటేలో 57.5 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు వివరించారు. రాజౌరిలోని దర్హాలి, ఖండ్లి, సుక్తోహ్, జమెలా నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. దర్హాలీ నదిలో వరద ఉప్పొంగడంతో దగ్గరలో ఉన్న కొత్త బస్టాండ్‌లోకి నీరు చేరి వందలాది వాహనాలు నీటమునిగాయి. సమీపంలో లోతట్టు ప్రాంతంలో ఉన్న 50కిపైగా కుటుంబాలు ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాయి. రాజౌరి ఎమ్మెల్యే ఇఫ్తకార్ అహ్మద్ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అఖ్నూర్‌లో చీనాబ్ నది, పీర్ పంజాల్‌లో మనవార్ నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో ప్రతికూల వాతావరణం కారణంగా అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. చాలామంది యాత్రికుల వాహనాలు రహదారులపై నిలిచిపోయాయి. మరోవైపు ఆయా ప్రాంతాల్లో రెస్క్యూ, సహాయక బృందాలు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి వరదబాధితులకు సహాయక, పునరావాస చర్యలు చేపట్టారు. మరోవైపు నాగాలాండ్‌లోని మోన్ ప్రాంతంలో ఆదివారం ఉదయం కొండచరియలు విరిగిపడటంతో 15 ఇళ్లు కూలిపోయాయి. 8 మంది మృతి చెందారు. ఎన్డీఆర్ఎఫ్, అసోం రైఫిల్స్, నాగాలాండ్ పోలీసు బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. ఉత్తరాఖండ్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో పిడుగుపాటుకు గురై ఇద్దరు మృతి చెందగా, కొండచరియలు విరిగిపడటంతో 84 రహదారులను మూసివేశారు. కేదార్‌నాథ్ యాత్ర, కైలాస్ మానసరోవర్ లో పలువురు యాత్రికులు చిక్కుకున్నారు. పిథోర్‌గడ్‌లో కొండచరియలు విరిగిపడటంతో బేస్ క్యాంప్ వద్ద 50 మంది యాత్రికుల బృందాన్ని నిలిపివేశారు. డెహ్రాడూన్‌లో కురిసిన భారీ వర్షాలకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. అలకనంద నది నీటిమట్టం భారీగా పెరిగి ఘాట్లు మునిగిపోయాయి. చత్తీస్‌గఢ్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో సుర్గుజా జిల్లాలో పిడుగుపాటుకు గురై ఇద్దరు మృతి చెందారు. జార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లో ఇప్పటివరకు ఏడుగురు మృతి చెందారని, 29 మంది గాయపడ్డారని అధికారులు ప్రకటించారు. జమ్మూ కశ్మీర్ లెఫ్ట్ నెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లాతో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఫోన్‌లో మాట్లాడారు. అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# బీఆర్ఎస్‌కు మల్లారెడ్డి గుడ్‌బై?

(మొదటి పేజీ తరువాయి)

సభలో రేవంత్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు చేస్తున్నా పట్టించుకోలేదు. సభ ముగిసిన తర్వాతనైనా, కనీసం మరుసటి రోజైనా (ఆదివారమైనా) రేవంత్ విమర్శలను మల్లారెడ్డి ఖండించలేదు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆవేదన చెందాయి. తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యేగా పాల్గొన్నారనుకున్నా.. సీఎం విమర్శలపై ప్రైవేటుగానైనా స్పందించలేదని మల్లారెడ్డిపై బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశాయి. మల్లారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలంటూ బీఆర్ఎస్ క్యాడర్ డిమాండ్ చేసింది. మరోవైపు ‘ఇప్పుడు ఏం బ్లాక్‌మెయిల్ చేశాడని సైలెంట్ అయినవ్ మల్లన్నా?’ అంటూ బీఆర్ఎస్ నేత క్రిశాంక్ ప్రశ్నించారు. ఈ పరిణామాల తరువాత కూడా మల్లారెడ్డి స్పందించకపోవడంతో ఆయన బీఆర్ఎ?సలో ఉన్నట్లా? లేనట్లా? అన్న చర్చ మొదలైంది. వాస్తవానికి మల్లారెడ్డిపై మేడ్చల్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గతంలోనే పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. పార్టీ కార్యకలాపాలకు ఆయన దూరంగా ఉండడంతోపాటు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కూడా హాజరు కావడంలేదు. దీంతో ఈ బాధ్యతలను వీలైతే ఇంకెవరికైనా అప్పగిస్తే మంచిదని వారు కోరారట.

### కుటుంబంతో కలిసి ప్రధాని మోదీ వద్దకు

మల్లారెడ్డి గతంతో తన కొడుకు భద్రారెడ్డి, కోడలు ప్రీతిరెడ్డితో కలిసి ప్రధాని మోదీని కలిసిన విషయం తెలిసిందే. తనవిద్యాసంస్థల వ్యాప్తిలో భాగంగానే ప్ర?ధానిని కలిసిన ట్టు సన్నిహితులు చెప్పుకొచ్చినా.. బీఆర్ఎస్ శ్రేణులు బీజేపీలో చేరడానికే మోదీని కలిశారని నమ్ముతున్నారు. వ్యాపా ర సామ్రాజ్యాన్ని దేశమంతటా విస్తరింపజేసేందుకు బీజేపీ ప్రభుత్వం మద్దతు కోసం మల్లారెడ్డి యత్నిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయనను తమ పార్టీలో తీసుకురావాలని భావించిన కాంగ్రెస్ సీనియర్లు పీసీసీ స్థాయిలో చర్చలు జరిపినట్టు తెలిసింది. గతంలో ఆయన ప్రస్తుత కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌నూ కలిశారు. పైగా ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు తగ్గించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల వరకు మల్లారెడ్డి కాంగట?స్రలోకి వస్తారంటూ ఆ పార్టీ నేతలు కొందరు ప్రచారం చేస్తున్నారు.

# ఇరాన్‌పై అమెరికా దాడి

(మొదటి పేజీ తరువాయి)



ఈ ఆపరేషన్ లక్ష్యమని తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశాలతోనే ఈ దాడులు చేశామని వెల్లడించింది. హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలకు ముప్పు కలిగించే ఇరాన్ సామర్థ్యాన్ని మరింత బలహీనపర్చడమే ఈ దాడుల టార్గెట్ అని చెప్పింది. అమెరికా సైనిక కేంద్ర కమాండ్ తన ప్రకటనలో, ఇరాన్ సైనిక తీరప్రాంత నిఘా, వాయు రక్షణ సౌకర్యాలు, సముద్ర సామర్థ్యాలు, క్షిపణి, డ్రోన్ నిల్వ స్థావరాలపై కూడా దాడి చేసినట్లు పేర్కొంది. శుక్రవారం జోర్డాన్‌లోని ఒక స్థావరంపై టెహ్రాన్ దాడిలో ఇద్దరు అమెరికా సైనికులు మృతిచెందారని, మరొకరు మరొకరు గల్లంతయ్యారని వాషింగ్టన్ తెలిపింది. మరో నలుగురు అమెరికా సైనికులు ఆసుపత్రులకు తరలించబడ్డారని పేర్కొంది. కానీ మృతుల వివరాలను వెల్లడించలేదు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి, 16 మంది అమెరికా సైనికులు మరణించగా, 430 మందికి పైగా గాయపడ్డారు. జోర్డాన్ వైపు ఇరాన్ క్షిపణులను ప్రయోగించిందని, ఆ మంటలు తమ సరిహద్దులు దాటి వ్యాపించవచ్చని ఇజ్రాయెల్ సైన్యం ఆదివారం ప్రజలను హెచ్చరించింది. జోర్డాన్ సమీపంలోని ఓడరేవు పట్టణమైన అకాబా వైపు ఇరాన్ క్షిపణులను ప్రయోగించిందని తెలిపింది. అమెరికా దాడులకు ప్రతీకారంగా కువైట్‌లోని రెండు సైనిక స్థావరాలపై డ్రోన్ దాడులు చేశామని ఇరాన్ ఆదివారం పేర్కొంది. కువైట్‌లోని క్యాంప్ ఉద్దెరిలో ఉన్న ఆయుధాల స్థావరంపై, అలీ అల్ సలేం ఎయిర్ బేస్‌లోని పేట్రియట్ రాడార్ వ్యవస్థ, వైమానిక నిఘా రాడార్‌ను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. గత వారం అమెరికాతో కాల్పుల విరమణ ఒప్పందం విఫలమైనప్ప టి నుంచి, ఇరాన్ తన దాడులను ఇజ్రాయెల్‌పై కాకుండా, గల్ఫ్‌లోని అమెరికా మిత్రపక్ష అరబ్ దేశాలపై, అలాగే జోర్డాన్‌పై కేంద్రీకరించింది.

# అఖిలపక్షంలోనే ‘అగ్గి’



- తృణమూల్ రెబల్ ఎంపీలకు ఆహ్వానంపై విపక్షాల అభ్యంతరం
- కాసేపు వాకౌట్ చేసి నిరసన
- నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు
- సీజేపీ ఆందోళనలతో భద్రత కట్టుదిట్టం

దిల్లీ: పార్లమెంటు సమావేశాల ప్రారంభానికి ముందు రోజు సంప్రదాయబద్ధంగా నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలోనే రాజకీయ వేడి రాజుకుంది. తృణమూల్ కాంగ్రెస్ తిరుగుబాటు ఎంపీలనూ సమావేశానికి ఆహ్వానించడంపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. కొద్దిసేపు వాకౌట్ చేసి నిరసన తెలిపాయి. తర్వాత మళ్లీ సమావేశానికి వచ్చాయి. అయోధ్యలో విరాళాల చోరీ, పరీక్షల నిర్వహణలో వైఫల్యం, పెట్రోలులో ఇథనాల్ కలపడం, ఓటు చోరీ, ‘సభ్యుల చోరీ’ గురించి చర్చకు అవకాశం కల్పించాలని డిమాండు చేశాయి. సోమవారం నుంచి ఆగస్టు 13 వరకు జరిగే వర్షాకాల సమావేశాల్లో అన్ని పక్షాల సమన్వయం కోసం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన పార్లమెంటు అనుబంధ భవనంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్ రెబల్ వర్గం, తెదేపా, జనసేన, శివసేన, వైకాపా, భారాస సహా 40 పార్టీలు పాలుపంచుకున్నాయి.

### ఎజెండాలో 8 బిల్లులు: రిజిజు

పార్లమెంటు సమావేశాల ఎజెండాలో 8 బిల్లులు చేర్చామని, ఇంకా ఏదైనా తెచ్చేట్లయితే సభా వ్యవహారాల సంఘంలో (బీఏసీ) చర్చించి ప్రకటిస్తామని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. నిబంధనలను అనుసరించే టీఎంసీ తిరుగుబాటు ఎంపీలను పిలిచినట్లు చెప్పారు. ‘20 మంది తృణమూల్ ఎంపీలు తమను ఎన్‌సీపీఐలో విలీనం చేయాలని, వేరేగా కూర్చోవడానికి అవకాశం ఇవ్వాలని స్పీకర్‌కు వినతి పత్రం సమర్పించారు. అతి పెద్ద బ్లాకుగా ఉన్న వారి హక్కును ఎలా కాదనగలం.. అది స్పీకర్ పరిధిలోని అంశం’ అని స్పష్టం చేశారు. (ఈ 20 మందికి విడిగా సీట్లు కేటాయించాలని స్పీకర్ నిర్ణయించారు. మరో 19 మందికీ ఇలాంటి ఏర్పాటు చేశారు. ఆ మేరకు తమ సీట్లు మారాల్సి వచ్చిన వారిలో వైకాపా సభ్యుడు పి.వి.మిథున్‌రెడ్డి ఒకరు.)

### ఆశ్చర్యపోయేలా ఏవీ తీసుకురాబోం

నియోజకవర్గాల పునర్విభజన బిల్లు గురించి రిజిజు జవాబిస్తూ.. నిబంధనల ప్రకారమే కొత్త బిల్లులను తెస్తామని, ఎవరినీ ఆశ్చర్యపరిచేలా తీసుకురాబోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఏదైనా కావాలనుకుంటే సభలోనూ, బయట చెప్పొచ్చు తప్పిస్తే తాము చెప్పిందే చేయాలని బలవంత పెట్టడానికి వీల్లేదన్నారు. కాంగ్రెస్ నాయకుడు గౌరవ్ గొగొయ్ మాట్లాడుతూ.. కీలకాంశాలపై ప్రభుత్వం స్పందిస్తుందా.. లేదా అని ప్రజలంతా చూస్తున్నారని చెప్పారు. నియోజకవర్గాల పెంపు దక్షిణాది వాటాను ప్రభావితం చేసేట్లయితే ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని డీఎంకే నేత తిరుచ్చి శివ చెప్పారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్ మాట్లాడుతూ.. నియోజకవర్గాల పెంపు బిల్లును ఏ రూపంలో తెచ్చినా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు.

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో అధికార, విపక్షాలు పరస్పరం అభిప్రాయాలు వ్యక్తం చేసుకున్నాయి.

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చలో పార్లమెంటు కార్యక్రమం జరగనుండటంతో ఎక్కడికక్కడ బారికేడ్లతో మూడంచెల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు విధించారు.

వందేమాతరం గేయాన్ని అవమానించడాన్ని నేరంగా పరిగణించి మూడేళ్ల వరకు శిక్ష విధించేందుకు ఉద్దేశించిన బిల్లును తొలిరోజే రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 34 నుంచి 38కి పెంచుతూ జారీచేసిన ఆర్డినెన్సు స్థానంలో బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు.

### టీఎంసీ ఎంపీలు, రెబల్స్ మధ్య మాటల యుద్ధం

అఖిలపక్ష సమావేశంలో తృణమూల్, దాని తిరుగుబాటు సభ్యుల మధ్య మాటల యుద్ధం నడిచింది. తృణమూల్ ఎంపీ మహువా మొయిత్రా విలేకరులతో మాట్లాడుతూ.. పార్లమెంటులో గ్రూపులకు అనుమతివ్వడానికి వీల్లేదన్నారు. ‘తృణమూల్ కాంగ్రెస్‌కు ఇప్పటికీ 28 మంది సభ్యులున్నట్లు లోక్‌సభ సచివాలయం పేర్కొంది. దాన్నిబట్టి ఎన్‌సీపీఐలో 20 మంది తిరుగుబాటు ఎంపీల విలీనాన్ని స్పీకర్ ఇప్పటివరకూ ఆమోదించలేదని స్పష్టమవుతోంది. వారిపై అనర్హత వేటును కోరుతూ మేం దాఖలు చేసిన పిటిషన్లు పెండింగులో ఉన్నాయి. ఏ ప్రాతిపదికన వారిని అఖిలపక్ష సమావేశానికి పిలిచారు?’ అని ప్రశ్నించారు. రెబల్ గ్రూప్ నేత సుదీప్ బంధోపాధ్యాయ దీనిని తోసిపుచ్చారు. తాను ఇప్పటివరకూ దాదాపు 100 అఖిలపక్ష సమావేశాల్లో పాల్గొన్నానని, ఈ సమావేశం నుంచి వాకౌట్ చేసిన ఘటనలను గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. తమ ఎన్‌సీపీఐ ఇప్పుడు ఎన్డీయేలో రెండో అతి పెద్ద పార్టీగా ఉందన్నారు. 20 మంది ఉన్న తమకు మొదటి వరుసల్లో సీట్లు కేటాయించి, 8 మంది ఉన్న పార్టీని వెనక్కి పంపించాలని కోరామన్నారు. ఎవరి స్థానం ఏంటో 24 గంటల్లో తెలుస్తుంది కాబట్టి టీఎంసీ నేతలు అంతవరకు వేచి చూడాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. మీ విలీనం ఎందుకు ఆలస్యమవుతోందని విలేకర్లు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. ‘ఎన్‌సీపీఐకి ఎన్నికల సంఘం గుర్తింపు ఉందా.. అని స్పీకర్ అడిగారు. అందుకు సంబంధించినవి మేం సభాపతికి అందించబోతున్నాం’ అని ప్రకటించారు. మరో నాయకురాలు కకోలి ఘోష్ దస్తీదార్ మాట్లాడుతూ.. అఖిలపక్ష సమావేశం నుంచి వాకౌట్ చేసిన చరిత్ర ఇదివరకు ఎన్నడూ లేదన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల సంఖ్య 28 నుంచి 8కి ఎందుకు పడిపోయిందో వారు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.





## అంబేద్కర్ ఆశయాల సాధనే సమాజ అభ్యున్నతికి మార్గం

- ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూలై 19**

గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం ఆదివారం సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు నక్క సతీష్ మాదిగ హాజరై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నక్క సతీష్ మాదిగ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. స్వతంత్ర భారతదేశానికి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాలు, దళితులు, మహిళల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని పేర్కొన్నారు. స్వతంత్ర భారతదేశ తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, గొప్ప ఆర్థికవేత్తగా, న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా దేశానికి విశేష సేవలందించిన అంబేద్కర్ కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల నుంచి ఉన్నత విద్యను అభ్యసించారని గుర్తు చేశారు. దేశానికి ఆయన చేసిన అమూల్యమైన సేవలకు గుర్తింపుగా 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం "భారత రత్న"తో సత్కరించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల మహిపాల్,చేనేత ఐక్యవేదిక మండల అధ్యక్షులు పెద్దూరి కుమారస్వామి, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి వేల్పుల రాజేష్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి అంజన్న, చెవులమద్ది రాజలింగు, చెవులమాద్ది సురేందర్,తదితరులు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.



## గొల్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా కాలభైరవ బోనాల ఉత్సవాలు

- స్వామిని దర్శించుకున్న జగిత్యాల జిల్లా ప్రజా సంఘాల జె ఎ సి అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూలై19**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లో ఇటీవల స్వయంబువుగా వెలసిన కాలభైరవ. సహిత వరహి. అష్టబుజ.అమ్మవారు సుబ్రహ్మణ్య. విగ్నేశ్వర. ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట చేసి ఆలయ నిర్మాణం చేసారు అందుకు అనుసంధానం గాను గ్రామం లో ప్రతి ఇంటి నుండి బోనం చేసి స్వామి కి నివేదించడం జరిగింది గ్రామం లోని మహిళలు భక్తి శ్రద్ధల తో ఉపవాసం చేసి స్వామి కి బోనం చేసి డప్పు చప్పుళ్లతో ఊరేగింపు గా బోనాలు తీసుకెళ్లి ఆలయ ప్రదీక్షణ చేసి బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా బోనగిరి మల్లారెడ్డి మాట్లాడుతూ మన గ్రామం లో స్వయంబువుగా దేవుళ్ళు వెలసినందుకు చాలా సంతోషం గా ఉంది. మహిమన్విత శక్తులు ఉన్నాయి కాబట్టే గ్రామం లో దేవుళ్ళు వెలిసారు. మొక్కుబడి గా కాకుండా భక్తి గా దేవుళ్ళ ని కోలుచుకోవాలి గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా దైవిక శక్తి ఉందని ఇలాంటి సందర్భాల్లో రుజువు అవుతుంది. గ్రామం లో ప్రజలు అందరూ ఆరోగ్య ఐశ్వర్యలతో. సుఖ శాంతులతో ఉండాలని కాలభైరవ స్వామి దయ తో సకాలంలో వర్షాలు కురిసి రైతులు బాగా పంటలు పండించి ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమం లో గొల్లపెల్లి గ్రామ రామాలయ వైస్ ప్రెసిడెంట్.శాతల్ల లక్ష్మణ్. కార్యదర్శి గంగాధర మధుసూదన్ బోనగిరివెంకటేష్. సరసాని అనిల్ రెడ్డి ముందాం సురేష్. ఈరవేణి నరేష్. వేల్పుల రాజేష్. వెనగందుల లక్ష్మణ్ గ్రామ ప్రజలు. పిల్లలు. యువత పాల్గొన్నారు.



## ఎస్ ఐ ఆర్ లక్ష్యాన్ని పూర్తి చేసిన బూత్‌లకు బీజేపీ అభినందనలు

**కోరుట్ల జూలై 19 (ప్రజాతీర్పు)**

కోరుట్ల మండలంలోని పలు గ్రామాల్లో 100 శాతం ఎస్ ఐ ఆర్ ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి డిజిటలైజేషన్ విజయవంతంగా పూర్తి చేసిన బూత్‌లలో సేవలందించిన బి ఎల్ ఓలు మరియు బి ఎల్ ఏ-2లకు భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బి ఎల్ ఎ-1, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి, దిశ కమిటీ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్ పాల్గొని, జోగన్‌పల్లి (117, 118), ధర్మారం (96, 97), సర్పరాజుపూర్ (112), తిమ్మయ్యపల్లి (110), అయిలాపూర్ (106) బూత్‌లలో 100 శాతం ఎన్యుమరేషన్ పూర్తి చేయడంలో సహకరించిన బి ఎల్ ఓలు, బి ఎల్ ఎ-2లను అభినందించి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి శ్రీనివాసన్ మాట్లాడుతూ, మిగతా బి ఎల్ ఎ-2లు, బి ఎల్ వోలు కూడా జూలై 20వ తేదీలోపు ఎస్ ఐ ఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని కోరారు. అలాగే లక్ష్యాన్ని పూర్తి చేసిన ప్రతి బూత్‌లో పనిచేసిన బి ఎల్ ఓలు, బి ఎల్ ఏ-2లను కూడా ఇదే విధంగా గౌరవప్రదంగా సన్మానించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు, జోగన్‌పల్లి సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, కోరుట్ల మండల అధ్యక్షుడు పంచిరి విజయకుమార్, బి ఎల్ ఏ-2 మండల ఇన్‌చార్జి బొలిశెట్టి రాజేందర్, సీనియర్ నాయకుడు అంబల్ల సుదర్శన్, బీజేవైఎం మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి రాజు, నాయకులు మల్లేష్ యాదవ్, విజయ్, రిషి, నర్సింహులు, మహేష్, రాజేశం, శ్రీనివాస్, రవితో పాటు పలువురు బి ఎల్ ఎ-2లు పాల్గొన్నారు.

# రైతులంతా ఏకమై ఒకే నిర్ణయంతో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి





- వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం
- ఎల్ నినో ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కొందాం
- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**(వి వెంకటేష్ ప్రజాతిర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 19**

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కొందామని, రైతులంతా ఏకమై ఒకే నిర్ణయంతో వరి మినహా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ కుమార్ తివారి, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగు మినహా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటివరకు 40 శాతం మాత్రమే వర్షపాతం నమోదు అయిందని, రాబోవు 3 నెలల లో కూడా ఈ పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని, ఇది ఒక ప్రకృతి విపత్తు లాంటిదని తెలిపారు. సాగునీరు, త్రాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని, ఈ కారణంగా ఈసారి నీటి లభ్యతలో లోటు ఉండడంతో వరి సాగులో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. నీటి ఇబ్బంది కారణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని, ఒకే నిర్ణయంతో ఈ సీజన్ లో వరి సాగు చేయవద్దని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో రాబోవు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని, నవంబర్ నెలలో వర్షం కురిసే అవకాశం ఉన్నా పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. భూగర్భ జలం తక్కువగా ఉందని, రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని, పప్పుధాన్యాలు, పత్తి, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి నీరు తక్కువ అవసరం ఉన్న పంటలు సాగు చేయాలని, అవసరమైన రాయితీ విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తక్కువ సమయంలో పంట చేతికి వచ్చే తక్కువ నీటి అవసరం ఉన్న పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. మండలాలు, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి ఆదాయం వచ్చే పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, వరి సాగు కారణంగా నష్టం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహించి కార్డులు అందించడం జరుగుతుందని, పంట సాగుకు అనుగుణంగా యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు. జూన్ మాసంలో రైతు భరోసా అందించడం జరిగిందని, రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఆదాయం వచ్చే పంటలు సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు.

### చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో కొత్తగూడెం జంక్షన్ నుండి రావిచెట్టు పెద్ద చెరువు) జంక్షన్ వరకు 1 కోటి 40 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో నిర్మించిన బైపాస్ సి.సి. రోడ్డును జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్, మార్కెట్ కమిటీ చైర్మన్ లతో కలిసి రాష్ట్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, మురుగునీటి వ్యవస్థ, అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టి పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పనులు ఉన్న ప్రాంతాలలో పనులను గుర్తించి, మంజూరు చేసి, పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రహదారి విస్తరణ పనులకు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సహకరించడం అభినందనీయమని, పట్టణ అభివృద్ధిలో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. 6 కోట్ల 50 లక్షల రూపాయల పుష్కరాల నిధులు మంజూరు చేసి రహదారి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 1 కోటి 20 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో 20 షాపులను నిర్మించి నిరుపేద అర్హులైన వ్యాపారస్తులకు కేటాయించడం జరుగుతుందని, రోడ్డు విస్తరణలో భూమి కోల్పోయిన నిజమైన వ్యాపారస్తులకు 50 మందికి షాపులు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని శివాలయం ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది చెన్నూర్ పట్టణానికి బహుమతిగా ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వార్డులలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అంతర్గత రహదారులను పూర్తిస్థాయిలో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమ సతి గృహాలలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బైపాస్ రోడ్డు నిర్మాణంతో చెన్నూర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని తెలిపారు. సి.సి. రోడ్లు, మురుగునీటి వ్యవస్థ అభివృద్ధి, త్రాగునీరు, సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాటు పనులను వేగంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో చేపట్టిన వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు తుది దశకు చేరుకున్నాయని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం చెన్నూర్ పట్టణంలోని మైనారిటీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం, విద్యాబోధన, పారిశుద్ధ్యం ఇతర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## నిజాంసాగర్ మండల కేంద్రంలో మాలల హక్కు పోరాటానికి శ్రీకారం

**నిజాంసాగర్ జులై 19( ప్రజా తీర్పు )**

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని మాగి, నిజాంసాగర్, వడ్డేపల్లి, జక్కాపూర్ గ్రామాల్లో మాల సంఘం రాష్ట్ర నాయకుడు అయ్యాల సంతోష్ మాల సామాజిక వర్గ ప్రజలకు కుల వర్గీకరణ నేపథ్యంలో రోస్టర్ విధానంలో వస్తున్న మార్పులపై అవగాహన కల్పించారు. వర్గీకరణ వల్ల రోస్టర్ పాయింట్లలో జరిగే మార్పులు, మాలలకు కలిగే అన్యాయాన్ని వివరించారు. అనంతరం గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హక్కుల సాధన కోసం గ్రామస్థాయి నుంచి ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నర్సింగ్‌రావుపల్లి గ్రామ అధ్యక్షుడు మస్కురి సామెల్, ఉపాధ్యక్షుడు గైని విఠల్, ప్రధాన కార్యదర్శి గైని మిద్దింటి నగేష్, కోశాధికారి గైని సాయిలుతో పాటు గైని లింగం పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మార్కెట్ కమిటీ చైర్మన్‌ఆకుల నరసన్న

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జులై 19**



పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న అన్నారు. ఆదివారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలో తుంగాని శంకరయ్యకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ స్లాబ్ పోసే కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకుల నరసన్న మాట్లాడుతూ, అర్హులైన పేదలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదల గృహ నిర్మాణంపై ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని విమర్శించిన ఆయన, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసన్న తో పాటు చామనపల్లి సర్పంచ్ బోగొండ ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జగ్గాని కనకయ్య, కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు దీకొండ శంకరయ్య, బుర్ర గంగయ్య, రాజయ్య,మూల రవీందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న 99 టీవీ ప్రతినిధి ఎం. జగదీష్

### బాధిత కుటుంబ సభ్యుల ప్రశంసలు.. స్థానికుల అభినందనలు

**నర్సంపేట రూరల్, జూలై 19, ప్రజా తీర్పు ప్రతినిధి:**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని 25వ వార్డులో రూ.1 లక్ష విలువైన చెక్కును నిజాయితీతో యజమానికి అందజేసి 99 టీవీ జర్నలిస్టు మహాదేవుని జగదీష్ మానవత్వాన్ని చాటుకున్నారు.స్థానికంగా రోడ్డుపై ఓ లక్ష రూపాయల చెక్కు కనిపించడంతో దానిని గమనించిన జర్నలిస్టు ఎం. జగదీష్, వెంటనే 25వ వార్డు కాలనీవాసుల సహకారంతో చెక్కు ఎవరిదో ఆరా తీశారు. విచారణలో భాగంగా ఆ చెక్కు కొలువుల స్వామి కుటుంబానికి చెందినదిగా గుర్తించారు. అనంతరం వారి ఇంటికి వెళ్లి చెక్కును కుటుంబ సభ్యులకు సురక్షితంగా అందజేశారు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చెక్కును ఒక డబ్బాలో భద్రపరిచి ఉంచగా, ఆ



డబ్బాను ఓ కోతి ఎత్తుకెళ్లింది. అనంతరం డబ్బా తెరుచుకోవడంతో అందులోని చెక్కు బయటకు పడిపోయినట్లు వెల్లడించారు. చెక్కు పోయిందని ఆందోళన చెందుతున్న సమయంలో, అది సురక్షితంగా తమ చేతికి చేరడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. విలువైన చెక్కును ఎలాంటి స్వార్థం లేకుండా నిజాయితీతో అప్పగించిన నర్సంపేట డివిజన్ జర్నలిస్టు మహాదేవుని జగదీష్‌ను కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు కూడా ఆయన నిజాయితీ, సామాజిక బాధ్యతను ప్రశంసిస్తూ, ఇలాంటి సంఘటనలు సమాజంలో మానవీయ విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

# బంజారా మహిళలభక్తి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక తీజ్.పండుగ

- టేకులపల్లిలో తీజ్ పండుగ తేదీల ఖరారు
- 23న కాడావో వేరాయోరో
- ఒకే రోజు అన్ని తండాల్లో తీజ్ జరుపుకోవాలని నాయక్-కార్బరి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) జులై 19**



భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా టేకులపల్లి మండలం జై సేవాల్ జై జగదాంబ దేవి ఆలయ ప్రాంగణంలోలి తీజ్ పండుగ నిర్వహణపై ఉమ్మడి సమావేశం ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి ఉమ్మడి పంచాయతీ సర్పంచ్, ప్రతి తండా నాయక్-కార్బరి, రాజకీయ నాయకులు, విద్యావంతులు,మేధావులు.హాజరయ్యారు.ముఖ్య నిర్ణయాలుశ్రావణమాసంలో వచ్చే గిరిజన ఏకైక పండుగ తీజ్ ను ప్రతి తండాలో ఒకే రోజు, ఒకే తేదీన జరుపుకోవాలని సమావేశంలో తీర్మానించారు.14-07-2026, మంగళవారం రాత్రి 7:30 గంటలకులి - ఘవ్ గాలేరు15-07-2026, బుధవారం- తీజ్ బోయెరో.23-07-2026, గురువారంలి - కాడావో-తీజ్ వేరాయోరో.సంస్కృతికి ప్రతీక తీజ్.తీజ్ పండుగ బంజారా మహిళల భక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకఅని నాయకులు పేర్కొన్నారు. ప్రకృతి పట్ల ప్రేమ, కుటుంబ సౌభాగ్యం, ఐక్యతను చాటే ఈ పవిత్ర పర్వదినం మన సంస్కృతిని తరతరాలకు అందించే గొప్ప ఆచారం అని తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని, శ్రీ సంత్ సేవాల్ మహారాజ్వారి, జై మేరమా యాడిఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో గుడి ధర్మకర్త భూక్య గన్నా నాయక్. మంతు సేవాల్ మహారాజ్ .భూక్యా దళ్ సింగ్ నాయక్లి, బానోత్ మోతిలాల్ నాయక్ మాను నాయక్ బోడ మంచా నాయక్ భూక్య కిషోర్ సింగ్ నాయక్లి, బోడ పుణ్యనాయక్ -గంగా నాయక్, భూక్య లాలు నాయక్లి, మూడ్ హుస్సేన నాయక్, హలవత్ స్వామి నాయక్ .బోడా మోతిలాల్ నాయక్లి, మూడు బిచ్చు నాయక్. మూడ్ రమేష్,హమాలీబాలాజీ.తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసులపై దాడులు ఆపాలి.. అటవీ అధికారులను సస్పెండ్ చేయాలి

- లావుడ్యా సత్యనారాయణ నాయక్

**(జక్కుల ఫాల్గుణ, ప్రజా తీర్పు భద్రాద్రి కొత్తగూడెం ) జూలై 19**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మనుబోతులపాడు పంచాయతీ పరిధిలోని వేములూరు గ్రామంలో పోడు భూములు సాగు చేస్తున్న ఆదివాసులపై అటవీ అధికారులు జరిపిన దాడులు, దౌర్జన్యాన్ని బీఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల అధ్యక్షుడు లావుడ్యా సత్యనారాయణ నాయక్ తీవ్రంగా ఖండించారు. గత 30 సంవత్సరాలుగా ఆదివాసీలు సాగు చేస్తున్న సుమారు 35 హెక్టార్ల పోడు భూములను బలవంతంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయడం అన్యాయమన్నారు. అటవీ అధికారుల దాడుల్లో ఆరుగురు ఆదివాసి మహిళలు గాయపడినట్లు పేర్కొంటూ, మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసుల భూములను లాక్కునే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, జిల్లాలో ఎక్కడ ఆదివాసులకు అన్యాయం జరిగినా వారి పక్షాన అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. వేములూరు గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పోడు భూముల సర్వేలను పూర్తి చేసి అర్హులైన ఆదివాసులకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కోరారు. ఆదివాసులకు న్యాయం జరగని పక్షంలో పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనుల తరఫున బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని లావుడ్యా సత్యనారాయణ నాయక్ హెచ్చరించారు.



## నీట్ విజేతలకు అభినందన పురస్కారం

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 19**

నీట్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ నీట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనం. వైద్య విద్య ద్వారా సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఈ పలితాలు ఆదర్శం అని అన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో శ్రమిస్తే విజయాన్ని ఎవరూ ఆపలేరని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ కుటుంబానికి, జగిత్యాల జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం రాజగోపాల్,సర్పంచులు హరీష్,సుశీన్,మండల సర్పంచులు, మారుతి, తోట శ్రీనివాస్,రాజకుమార్,శేఖర్, రాంచేంద్రం,లక్ష్మణ్, తిరుపతి, సతీష్,సురేందర్ పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురువాలని ప్రార్థించా...

- మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 19.**



జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని తెలంగాణ మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సి. పార్థసారథి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఈవో ఎస్. అంజనారెడ్డి శాలువాతో సత్కరించారు. దర్శనం అనంతరం పార్థసారథి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ, రైతులందరికీ శుభం కలగాలని, మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆంజనేయస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ సూచనలను అనుసరించి రైతులు సాగు పనులు చేపట్టాలని సూచించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్గా పనిచేసిన రోజుల్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఏ ఈ ఓ హరిహరనాథ్, సుపేరెండేంట్ సునీల్ ,చంద్రశేఖర్ లు ఉన్నారు



## 10 లక్షల వెయ్యం తో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్

**(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా) జులై 19**

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని అనంత సరస్వతి నగర్ లో కట్ట మైసమ్మ ఆలయం దగ్గర సుమారు 10 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, పెంటయ్య. రాజు యాదవ్. కిరణ్. దేవేందర్. వంశి యాదవ్.. ఊదరి శ్రీనివాస్ యాదవ్ రాకేష్ .యాదవ్. నరసింహారెడ్డి. కిషోర్,నవీన్,తో పాటు గుడి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

**(పగడాల రామారావు ప్రజాతీర్పు పార్ల మండల ప్రతినిధి. బయ్యారం మండల ప్రతినిధి)జులై 19**

బయ్యారం. స్థానిక మండల కేంద్రం వెజేళ్ళ సైదులు రావు భవనంలో నిడికొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం జరిగిన సిపిఎం బయ్యారం మండల కమిటీ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను విడనాడాలని, జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చేందుకు కొత్తగా తెచ్చిన విబి జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని పాతవిధానమే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకొచ్చే విద్యుత్ చట్టం రైతాంగం నడ్డివిర్చే విధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆగస్టు 10న జరిగే కార్యక్రమంలో కార్మికులు, శ్రామికులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుంట ఉపేందర్, జిల్లా కమిటీ సభ్యులు మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరు మధు మండల కమిటీ సభ్యులు ఎస్ కే యాకూబ్, బస్వ వెంకటేశ్వర్లు, వల్లాల వెంకన్న, అంగిరేకుల నాగేశ్వరరావు, మంకెన తిరుపతిరావు, కదారి విజయ, వెనుమోహన్ పతంగి పురుషోత్తం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా జువ్వాడి అమరేందర్ రావు

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జులై 19**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీకి ప్రధాన కార్యదర్శిగా జువ్వాడి అమరేందర్ రావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపెల్లి సత్యం అమరేందర్ రావుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీఅధ్యక్షులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పోరాడాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని ఆదేశించారు. పార్టీ సిద్ధాంతాలను బలంగా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.తన నియామకం పట్ల స్పందించిన జువ్వాడి అమరేందర్ రావు మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పట్ల తన నిబద్ధతను, విధేయతను నిరూపిస్తూ, అధిష్టానం, డీసీసీ అధ్యక్షుల ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. డిసిసి అధ్యక్షునితో పాటు కాంగ్రెస్ నాయకులు బైరిశెట్టి సంపత్, వెల్మ కృష్ణ రెడ్డి, రాజా నరసింగా రావు, కోల ప్రభాకర్, కర్ర కార్తీక్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## దివంగత మాజీ మంత్రి చొక్కా రావు జయంతి వేడుకలు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూలై 19**

దివంగత మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు జయంతి సందర్భంగా నగరంలోని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చొక్కారావు జయంతి వేడుకలకు హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, ఐటి, పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, దివంగత నేత తన రాజకీయ గురువు చొక్కారావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో పారదర్శకత, నీతికి, నిజాయితీకి మారు పేరుచొక్కారవు అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని జిల్లా రాజకీయాల్లో ఎదిగామని పేర్కొన్నారు. వారి ఆశయాలను స్పూర్తిగా తీసుకొని ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పుల అంజని ప్రసాద్ ఏండి తాజ్ ఆకారపు భాస్కర్ రెడ్డి మల్లికార్జున రాజేందర్ మడుపు మోహన్ గుండాటి శ్రీనివాస్ రెడ్డి పడిశెట్టి భూమయ్య బోనాల శ్రీనివాస్ నిహాల్ అహ్మద్ వంగల విద్యాసాగర్ కామ్రెడ్డి రాంరెడ్డి కిమ్ పహాద్ మాదాసు శ్రీనివాస్ కంకణాల అనిల్ కుమార్ కుంభాల రాజు కుమార్ తోట అంజయ్య కొట్టే ప్రభాకర్ పెద్ది గారి తిరుపతి సాయిని తిరుపతి షబాన మహమ్మద్ ఖలీల్ నాగుల సతీష్ ముక్క భాస్కర్ స్వప్నశ్రీ పెంట శేఖర్ రాచర్ల పద్మ కుర్ర పోచయ్య నెల్లి నరేష్ గుండారపు శ్రీనివాస్ వీర దేవేందర్ మార్కరాజు బత్తిని చంద్రయ్య గౌడ్ సుంకరి గణపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులువాతావరణానుకూల సాగుపై అవగాహన పెంచుకోవాలి : ఎమ్మెల్యేదొంతిమాధవరెడ్డి

- ఆరుతడి పంటలపై రైతులు అవగాహనపెంపొందించుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నర్సంపేటరూరల్, జూలై 19 , ప్రజా తీర్పు ప్రతినిధి:**



మారుతున్న వాతావరణ పరిస్థితులు, నీటి వనరుల లభ్యతకు అనుగుణంగా రైతులు పంటల సాగు విధానాన్ని మార్చుకుని శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి రైతులకు సూచించారు. ఆదివారం నర్సంపేట రైతు వేదికలో ఏర్పాటుచేసిన నీటి వనరుల లభ్యత వర్షాభావ పరిస్థితులు మరియు ఆరుతడి పంటలపై రైతులతో వారు పాల్గొని రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పించడమైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ పరిధిలో 6 మండలాల పరిధిలోని రైతులు వర్షాభావ పరిస్థితుల దృశ్య ప్రభుత్వ నిర్దేశాల మేరకు రైతులు ప్రత్యామ్నాయ పంటలకు వెళ్లాల్సిందిగా వారు సూచించారు.నర్సంపేట నియోజక వర్గ పరిధిలో మొత్తం 1,30 వేల ఎకరాల వ్యవసాయ సాగు చేస్తున్నాం అని, ఇట్టి సాగు పాకాల చెరువు,రంగయ్య చెరువు,మాదన్నపేట చెరువు కింద సాగుచేయడం జరుగుతుంది. మిగతా చిన్న చిన్న చెరువులు , బోర్ల ద్వారా పడుతున్నాయని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎల్ నినో ప్రభావం వలన మబ్బులు కనిపిస్తున్నాయికాని ,వర్షాలు పడకపోవడం, లేదా అధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం నిర్దేశించిన ఆరుతడి పంటలు వేసుకోవాలని వారు పేర్కొన్నారు. చెరువుల కింద రైతులు అఖిలపక్షం కమిటీలను ఏర్పాటు చేసుకొని రానున్న కాలంలో రైతులు ఎలాంటి పంటలు పండించాలి అనే దానికార్య చరణప్రణాళికలు చేయాలని అందుకు అధికార యంత్రాగం కృషి చేయాలని అన్నారు. యాసంగి ప్రణాళికలు కూడా సిద్ధం చేసేలా క్షేత్రస్థాయి అధికారులు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా నీటి వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరు తడి పంటల సాగుపై శాస్త్రీయ సూచనలను పాటించాలని సూచించారు. వ్యవసాయం, ఉద్యానవనం,నీటిపారుదల, భూగర్భ జలాలు, వాతావరణ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన వివరాలను రైతులకు వివరించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.రైతులు సందేహాలను అధికారులను అడిగినివృత్తిచేసుకున్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ ఆనందం, ఇరిగేషన్ ఎస్. ఈ, సంబంధిత మండలాల తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్లో రజక కుటుంబంపై దాడి.. ఫిర్యాదు చేసినా కేసు నమోదు కాలేదని ఆరోపణ

**మంథని, జూలై-19 (ప్రజాతీర్పు)**



మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో రజక కుటుంబంపై దాడి జరిగిన ఘటన కలకలం రేపింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, వెంకటాపూర్ గ్రామానికి చెందిన రాసమల్ల రవి, రాజబాబులపై అదే గ్రామానికి చెందిన బండారి సంపత్, బండారి శ్రీనులు ఈ నెల 6న ఒకే రోజు మూడు సార్లు దాడి చేశారని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దాడిలో రాసమల్ల రవి తలకు తీవ్ర గాయాలై ఆరు కుట్లు పడగా, రాజబాబుకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనపై ఈ నెల 8న మంథని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని బాధితులు ఆరోపించారు. నిందితులు గ్రామంలో రౌడీయిజానికి పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు.



## న్యాక్ కేంద్రంపై మంత్రి శ్రీధర్ బాబును ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**మంథని, జూలై-19 (ప్రజాతీర్పు)**

మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ ఆదివారం రాజగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై విమర్శలు చేశారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రం మంజూరును గొప్ప విజయంగా ప్రచారం చేసుకోవడం కంటే, అది చాలా ఏళ్ల కిందటే మంథనికి రావాల్సిందని అన్నారు. శ్రీధర్ బాబు కుటుంబం ఎన్నో సంవత్సరాలుగా మంథని నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తోందని, స్వయంగా ఆయన కూడా పలుమార్లు ఎమ్మెల్యేగా ఉన్నారని పేర్కొన్నారు. ఇంత కాలం అధికారంలో ఉన్నప్పటికీ ఇప్పుడు నైపుణ్యాభివృద్ధి కేంద్రం మంజూరును గొప్ప విజయంగా చూపించడం సమంజసం కాదని విమర్శించారు. రెండువేల నాలుగు నుంచి రెండువేల తొమ్మిది కాలంలోనే జగిత్యాలలో అప్పటి మంత్రి జీవన్ రెడ్డి నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని తీసుకొచ్చారని, ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా తన నియోజకవర్గానికి త్వరగానే ఇలాంటి కేంద్రాన్ని మంజూరు చేయించుకున్నారని చెప్పారు. మంథనిలో మాత్రం ఈ ప్రక్రియ ఆలస్యమైందని ఆరోపించారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రానికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని పుట్ట మధుకర్ డిమాండ్ చేశారు. భవనం పూర్తయిన తర్వాతే కేంద్రం ప్రారంభమవుతుందా, లేక అప్పటివరకు అద్దె భవనంలో నిర్వహిస్తారా అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కోడిగుడ్ల సరఫరా నిధుల లేమితో నిలిచిపోయిందని, పెద్దపల్లి--కాటారం రహదారి పనులు కూడా నిధుల కొరతతో పూర్తికాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటివరకు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు ఎన్ని, వాటిలో ఎన్ని అమలులో ఉన్నాయో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనుల కంటే కేసులు పెట్టడం, కూల్చివేతలకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపిస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని పుట్ట మధుకర్ అన్నారు.




## చివ్వెంల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్.

- అసాంఘిక చర్యలపై కఠినంగా ఉండాలి.
- మహిళ, బాలల భద్రతలో ప్రాధాన్యతతో పని చేయాలి.
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళికతో కృషి చేయాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 19**

చివ్వెంల పోలీస్ స్టేషన్‌ను సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని సిబ్బంది పనితీరును, విధుల పట్ల వారి అంకితభావాన్ని ఆయన నిశితంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను తనిఖీ చేశారు. గ్రామాల రికార్డ్స్, కేసుల నమోదు ప్రక్రియ, కేసుల దర్యాప్తు పురోగతి, మరియు పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల నిర్వహణ తీరును పరిశీలించి, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ, ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించాలి అన్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితులకు న్యాయం జరిగేలా, వారి పోగొట్టుకున్న నగదు త్వరగా రిఫండ్ అయ్యేలా తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలి సూచించారు. మహిళలు బాలల భద్రతలు ప్రాధాన్యతతో పనిచేయాలని ఫిర్యాదులు వస్తే వేగంగా స్పందించి వారికి అండగా నిలవాలని సూచించారు. జిల్లా కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారులు చివ్వెంల మండలం మీదుగా ఉన్నాయని, జాతీయ రహదారి 65 రహదారి ప్రధానంగా ఉన్నందున రోడ్డు ప్రమాదాలను నిర్మూలనకు అత్యంత ప్రణాళిక బద్దంగా కృషి చేయాలని తెలిపారు. అలాగే మండల పరిధిలో ఎలాంటి అక్రమ రవాణా సాగకుండా నిఘా ఉంచాలి. అసాంఘిక కార్యకలాపాలను ఉక్కుపాదంతో అణచివేయాలి అని ఆదేశించారు, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. పాత నేరస్థులు, నిందితులను చట్టప్రకారం బైండోవర్ చేయాలి అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంట సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, చివ్వెంల ఎస్ఐ మహేష్, మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## సేవా సప్తహాలో భాగంగా వృక్షార్పణ కార్యక్రమం

**మహమ్మద్ నగర్ / జులై 19( ప్రజా తీర్పు )**

కామారెడ్డి జిల్లా మహమ్మద్‌నగర్ మండలంలోని బూర్గుల్ గేట్ హనుమాన్ మందిరం వద్ద విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సేవా సప్తహ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వృక్షార్పణ కార్యక్రమం నిర్వహించారు. "మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం" అనే నినాదంతో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సంఘటన మంత్రి వినోద్ కుమార్, జిల్లా సహ సంయోజక్ మొట్ట సంతోష్, రవికిరణ్, మోహన్, ప్రవీణ్, శ్రవణ్, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు. సేవా సప్తహలో భాగంగా వృక్షార్పణ కార్యక్రమం

# ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా ప్రభుత్వ లక్ష్యం





- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద నూతన 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన. భట్టివిక్రమార్క, కోరం కనకయ్య ప్రజలకు అంకితం
- విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యం
- 1912 టోల్ ఫ్రీ సేవలు, పవర్ అంబులెన్స్‌లతో విద్యుత్ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) జులై 19**

భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ అంకిత్ మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇల్లందు మండలం రొంపేడు గ్రామంలో నూతనంగా 3కోట్ల 25 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా, టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద నూతనంగా నిర్మించిన 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేస్తూ విద్యుత్ మౌలిక సదుపాయాలను వేగంగా విస్తరిస్తున్నట్లు తెలిపారు. కొత్త విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటు, విద్యుత్ లైన్ల ఆధునికీకరణ, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాల పెంపు వంటి కార్యక్రమాలను ప్రాధాన్యతతో అమలు చేస్తున్నట్లు తెలిపారు . తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు, ఉద్యోగుల సంక్షేమం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా బొగ్గు వనరుల వినియోగం కోసం ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. సింగరేణి ప్రాజెక్టుల ప్రభావిత నిర్వాసితులకు న్యాయం చేయడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. సింగరేణి కార్మికులతో పాటు విద్యుత్ రంగ సంస్థల ఉద్యోగుల భద్రత కోసం ప్రమాద బీమా పథకాలు అమలు చేస్తున్నామని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రూ.1.20 కోట్ల ప్రమాద బీమా రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా విస్తృత కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పోడు భూముల హక్కులు పొందిన గిరిజన రైతుల వ్యవసాయాభివృద్ధి కోసం 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకం ద్వారా ఉచిత సౌర విద్యుత్, బోర్ బావులు, పంపుసెట్లు, డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పుల కారణంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా విద్యుత్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వైద్యరంగంలోని 108 అత్యవసర సేవల తరహాలో విద్యుత్ శాఖలో ప్రవేశపెట్టిన 'పవర్ అంబులెన్స్' సేవల ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు, అవసరమైన పరికరాలు, సాంకేతిక సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 165 పవర్ అంబులెన్స్‌లు ప్రజలకు సేవలందిస్తున్నట్లు వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. తాగునీటి వనరుల పరిరక్షణ, వన్యప్రాణులకు నీటి లభ్యత, వ్యవసాయ రంగానికి అవసరమైన చర్యలు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా, అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రొంపేడు, ముత్యాలంపాడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ఉపకేంద్రాల ద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతమై, విద్యుత్ లోడ్ సమతుల్యం కావడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయంగా పనిచేస్తుందని అన్నారు . ఈ కార్యక్రమాల్లో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్) చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ కాలే ప్రసాద్ స్థానిక సర్పంచ్ పూలబంతి కాంగ్రెస్ నాయకులు టేకులపల్లి మండల అధికారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్లో 387వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల

- అందెశ్రీ స్మారక స్థూపం ఏర్పాటు అభినందనీయం.
- తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారుల పాత్ర కీలకం.
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు.

**బోడుప్పల్, జూలై 19. ( ప్రజాతీర్పు)**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 387వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి భారత రాజ్యాంగ నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రీయ గీతం రచయిత అందెశ్రీ స్మారక స్థూపాన్ని ఘట్కేసర్లో ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, తెలంగాణ ఉద్యమంలో కవులు,కళాకారులు కీలక పాత్ర పోషించారని, తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని, అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వ ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చర్యలు వేగవంతం చేయడం అభినందనీయమని, అదే సమయంలో ఉద్యమకారుల గుర్తింపు పారదర్శకంగా కొనసాగాలని, ప్రతి ఉద్యమకారుడుకి 250 గజాలు ఇంటి స్థలం, పెన్షన్, ఆరోగ్య భద్రత కార్డు కల్పించాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గరుగుల యాకయ్య, శ్రీరాముల జ్ఞానేశ్వర్, రాపోలు వెంకటేష్, సాయి బండారి, యేసు రాజు, చిల్ల అంజయ్య, మేడే శ్రీకాంత్, రామకృష్ణ జి వెంకటేశ్వర్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గీత కార్మికుల ఈత చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

- మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ డిమాండ్

**నర్సంపేట టౌన్ జూలై 19 ప్రజా తీర్పు**

వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుదరావుపేట గ్రామం లో గీత కార్మికులకు చెందిన ఈత చెట్లు నరికిన వారిపై ప్రభుత్వం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ఓపెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.బుధరావుపేట గ్రామ శివారు ధర్మరావు పేట రోడ్డులో కొంత మంది ముప్పై ఈత చెట్ల ను నరికి వేయడం జరిగింది. మోకుదెబ్బ స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో నరికిన ఈత చెట్లను గ్రామ గౌడ సంఘం సభ్యులతో కలిసి ఆదివారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మోకుదెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ రోడ్డు, చెరువు కట్టల వెడల్పు పేరుతో కొందరు, రియల్ ఎస్టేట్ పేరుతో మరి కొందరు తాటి, ఈత చెట్లను నరికి వేయడం, దహనాలు చేయడం జరుగుతుందన్నారు.దీని వల్ల గీత వృత్తి పై తర తరాలుగా ఆదారపడి గీత కార్మికుల ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా దాసరి పల్లి,ముగ్దంపురం, పోనకల్లు,మల్లంపల్లి, లింగగిరి గ్రామాలలో తాటి, ఈత చెట్ల ను భూస్వాములు, కాంట్రాక్టర్లు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు నరికి వేయడం జరుగుతుందన్నారు. చెట్లు నరికిన వారిపి అధికారులు నామమాత్రపు కేసులు పెట్టడం తో చెట్ల నరికివేత ఆగడం లేదన్నారు. ఇప్పటికైనా అబకారి శాఖ, పోలీస్ అధికారులు చెట్లు నరికిన వారిపై కేసులు నమోదు చేయడం తో పాటు గీత కార్మికు లకు నష్ట పరిహారం ఇప్పించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, బుదరావుపేట గౌడ సంఘం అధ్యక్షు లు నారగాని పరమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు చిర్ర క్రాంతి కుమార్ గౌడ్, కారోబార్ మమ్మూరి మహే ష్ గౌడ్, కార్యదర్శి వల్లపుదాసు తిరుపతి గౌడ్, డైరెక్టర్ లు బండి రాజు గౌడ్, సుధాగాని మురళి గౌడ్, బత్తిని కేశవులు గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్,పల్స రమేష్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, నారగని సమ్మయ్య గౌడ్, నారగని పెద్ద రమేష్ గౌడ్, నరగాని చిన్న రమేష్ గౌడ్, బండారి వెంకన్న గౌడ్, బొమ్మగాని శ్యామ్ గౌడ్, నారగాని పెద్ద వెంకటేశర్లు గౌడ్, మోడెం యాకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మడేలయ్య ఉత్సవాలు వైభవంగా నిర్వహించిన మంథని రజకులు

**మంథని, జూలై-19 (ప్రజాతీర్పు)**

మంథని పట్టణంలోని రజకులు తమ కులదైవమైన శ్రీ మడేలయ్య స్వామి ఉత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజకవాడ నుంచి భక్తులు సామూహిక బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి పట్టణంలోని శ్రీ పెద్ద పోచక్క తల్లి ఆలయానికి చేరుకుని బోనాలను సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయంలో పూజలు చేసి, అక్కడి నుంచి బొక్కల వాగులో ఉన్న శ్రీ మడేలయ్య స్వామి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాల్లో మంథని పట్టణానికి చెందిన రజకులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు.



# ఆగష్టు 7న బెంగళూరులో జరిగే ఓబీసీ 11వ మహాసభ ను విజయవంతం చేద్దాం

## బీసీ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్

**నర్సంపేట టౌన్ జూలై 19 ప్రజా తీర్పు**



వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న హలో బీసీ ఛలో బెంగుళూరులో జరిగే అఖిలభారత జాతీయ ఓబీసీ 11వ మహాసభలను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్ సమక్షంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో నిర్వహించే అఖిలభారత జాతీయ ఓబీసీ 11వ మహా సభకు దేశవ్యాప్తంగా వేలాది మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్న సభకు దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సంగని మల్లేశ్వర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా రేపు జరగబోయే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో డిలిమిటేషన్, మహిళా బిల్లును పార్లమెంటులో ఆమోదించుకోవాలని చూస్తోందని దాన్ని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్లో వ్యతిరేకించి ఆమోదించకుండా అడ్డుకోవాలని సూచించారు. డిలిమిటేషన్, మహిళా బిల్లు వల్ల బీసీలకు ఎలాంటి రాజకీయ ప్రయోజనం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. దాని వల్ల అగ్ర కులాల రాజకీయ ప్రయోజనాల కోసమే మహిళా బిల్లు, డిలిమిటేషన్ బిల్లును కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకొస్తుందని అన్నారు. ఈ బిల్లుతో దేశవ్యాప్తంగా ఓబీసీలకు ఎటువంటి న్యాయం జరగదని తేల్చి చెప్పారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ... బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగే అఖిలభారత జాతీయ ఓబిసి 11వ మహాసభలను వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులతో పాటు మహిళా నాయకురాళ్ళు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఓబీసీ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్ జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, యూత్ జిల్లా అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట పట్టణ నాయకులు గట్ల నర్సింహరాములు, తాబేటి ప్రకాష్, జక్కుల రేణుక, కర్రు రాధిక తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి భూక్య మదన్ సింగ్ సేవలు చిరస్మరణీయం: కూనంనేని సాంబశివరావు

**(జక్కుల పాల్గుణ, ప్రజా తీర్పు భద్రాద్రి కొత్తగూడెం) జూలై 19**




అమరజీవి భూక్య మదన్ సింగ్ స్థూప ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు భూక్య మదన్ సింగ్ స్థూపాన్ని ఆవిష్కరించారు. పార్టీ సీనియర్ నాయకుడు భాగం శేషభూషణం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభకు భూక్య ప్రతాప్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ భూక్య మదన్ సింగ్ తన తుది శ్వాస వరకు సీపీఐ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేశారని, రైతు సంఘం అధ్యక్షుడిగా రైతుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. వారి కుటుంబం మూడు తరాలుగా పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాష మాట్లాడుతూ భూక్య మదన్ సింగ్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని, ఆ లోటును ఎవరూ పూడ్చలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కార్యదర్శి కోమారి వీర హనుమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు భూక్య దస్రు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తాళ్లూరి పాపారావు, తాళ్ల వెంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి తాళ్లూరి ధర్మారావు, లావుడియా గోపి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు వీర్ల మల్లేష్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ముక్కెర మురళి, సీతంపేట బంజర సర్పంచ్ జానకిరామ్, మాజీ సర్పంచ్ గుగులోత్ నెహ్రూ, లావుడియా హిరాలాల్, సీతంపేట సర్పంచ్ గరిక ఉపేందర్, గౌతంపూర్ సర్పంచ్, సింగభూపాలెం ఉపసర్పంచ్ గోరంట్ల ధర్మ, భాగం శ్రీకాంత్, శశికాంత్, కొండపల్లి నరేష్, కున్సోత్ శంకర్, బోడ రమేష్, మాలోత్ శంకర్, కుమారి కృష్ణతో పాటు సీపీఐ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజనింగ్ బాధిత విద్యార్థినులను పరామర్శించిన సర్వోత్తమ్ రెడ్డి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 19**



విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులు, అధికారులను కోరారు. విద్యార్థినులకు అవసరమైన అన్ని చికిత్సలు అందించి, వారి ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు భరోసా ఇచ్చారు.

## మాదిగ ఐక్యవేదికకు కాకాటి బాబు రాజీనామా.. ఎమ్మార్పీఎస్‌లో చేరిక ప్రకటన

**(జక్కుల పాల్గుణ, ప్రజా తీర్పు భద్రాద్రి కొత్తగూడెం) జూలై 19**



సుజాతనగర్: సుజాతనగర్ మండలానికి చెందిన కాకాటి బాబు మాదిగ ఐక్యవేదికలో తనకు ఉన్న అన్ని బాధ్యతలు, సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు. ఇకపై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఉద్యమంలో పనిచేస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా కాకాటి బాబు మాట్లాడుతూ, మాదిగల ఐక్యత కోసం ఏర్పాటైన కొన్ని వేదికలు ఆశించిన లక్ష్యాలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని, ఐక్యతను పెంపొందించాల్సిన చోట విభేదాలు పెరిగే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఇకపై మాదిగ ఐక్యవేదికతో తనకు ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. సుజాతనగర్ మండలంలో మాదిగ ఐక్యవేదిక కార్యకలాపాల నిర్వహణలో ప్రజాస్వామ్య విధానాలు పాటించలేదని, ఒకే వ్యక్తి ఆధిపత్యం కొనసాగుతూ సంస్థను వ్యక్తిగతంగా నడిపించే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఇతర కార్యకర్తల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్ణయాలు తీసుకోవడం, పదవుల పేరుతో హామీలు ఇచ్చి చివరికి నిరాశపరచడం వంటి పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. సమాజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎన్నో అవమానాలను భరించి పనిచేశానని, అయితే పరిస్థితుల్లో మార్పు కనిపించకపోవడంతో రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మాదిగ జాతి హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం దశాబ్దాలుగా పోరాడుతున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, భవిష్యత్తులో ఆయన మార్గదర్శకత్వంలోనే ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటానని చెప్పారు. మాదిగ యువత, ఉద్యమకారులు, సామాజిక కార్యకర్తలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజ ప్రయోజనాల కోసం పనిచేసే ఉద్యమాల వెంట నిలవాలని, ఐక్యత, ఆత్మగౌరవం, హక్కుల సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని కాకాటి బాబు పిలుపునిచ్చారు. ఇకపై పూర్తి స్థాయిలో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చేరి మందకృష్ణ మాదిగ సారథ్యంలో పనిచేస్తానని స్పష్టం చేశారు.

## నేటి నుంచి పార్లమెంట్

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 13 వరకు కొనసాగనున్నాయి. అయోధ్య విరాళాల చోరీ, పేపర్ లీకేజీలు, పార్టీ ఫిరాయింపులు వంటి అంశాలపై కేంద్రాన్ని నిలదీసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే అవకాశం ఉన్నది. మరోవైపు మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్‌పై కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నది. సమావేశాల చివరిలో ఈ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉన్నదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా వందేమాతరం బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. ఐదు కొత్త బిల్లులు, రెండు పెండింగ్ బిల్లులను కేంద్రం ప్రవేశపెట్టనుంది.

# చెన్నారావుపేట మండలం జల్లి గ్రామపంచాయతీ కార్యాలయం బిల్డింగ్ అవినీతి కాంట్రాక్టర్ పై సమగ్ర విచారణ చేపట్టాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద కి వినతి పత్రం అందజేసిన పాలకుర్తి విజయ్ కుమార్

**నర్సంపేట టౌన్ జూలై 19 ప్రజా తీర్పు**




వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లా స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా అధికారులు మరియు పోలీస్ అధికారు ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ అండ్ అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్ కొన్ని సమస్యల పైన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామపంచాయతీ కార్యాలయం కొత్తగా నిర్మించడం కోసం పది సంవత్సరాల క్రితం 15 లక్షల రూపాయలను గ్రామపంచాయతీ బిల్డింగ్ కోసం బిల్డింగ్ కాంట్రాక్టర్ మరియు అధికారులు అవినీతి చేశారని ఆ గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణం చేపట్టకపోవడం 15 లక్షలు సహా చేసిన అవినీతికి పాల్పడ్డ కాంట్రాక్టర్ పై మరియు ప్రభుత్వ అధికారులపై సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ఆ గ్రామపంచాయతీని పునర్ నిర్మాణం చేపట్టాలని అలాగే జల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పల్లె దావకాన బిల్డింగ్ నిర్మాణం కూడా అవినీతికి పాల్పడ్డారని ప్రభుత్వ అధికారులపై మరియు పల్లె దావకాన కాంట్రాక్టర్ పై సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పునర్నిర్మానం చేయాలని జిల్లా కలెక్టర్ కి వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ వినతి పత్రం అందజేశారు వెంటనే జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులకు సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు ఈ సమస్యలే కాకుండా నర్సంపేట డివిజన్లో ఆరు మండలాల కేంద్రంలోనూ విచ్చలవిడిగా గుడుంబా మరియు బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే నర్సంపేట డివిజన్ లోని కొన్ని పోలీస్ స్టేషన్లో కక్షపూరిత ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు తప్పుడు కేసులు పెడుతూ రాజకీయ నాయకుల పలుకుబడి ఉపయోగించి పోలీస్ అధికారులను తప్పుదోవ పట్టించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయకూడదని నిజమైన దళిత గిరిజనులకు అట్రాసిటీ కేసులు అన్యాయం జరుగుతుందని పోలీస్ అధికారులు రాజకీయ నాయకులకు ఒత్తిడి కాకుండా ఎస్సీ ఎస్సీ అట్రాసిటీ కేసులలో తప్పుడు కేసులు నమోదు చేయకూడదని ఈ మధ్యకాలంలో నర్సంపేట డివిజన్లో కొన్ని పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు రాజకీయ నాయకుల వల్ల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ తప్పుడు కేసులు నమోదు చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టిన దాని విషయంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారని కక్షపూరిత కేసులు పెట్టకూడదని పాలకుర్తి విజయ్ కుమార్ పోలీస్ అధికారులను హెచ్చరించారు ఈ సమస్యల పైన వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లాస్థాయి సమావేశ ంలో జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు పోలీస్ అధికారులు వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ ఆర్డిఓ సుమా నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి డిబిసిడిఓ మరియు డిఎస్డివో ఇన్చార్జి పుష్పలత వరంగల్ నర్సంపేట వర్ధన్నపేట మామునూరు ఏసీపీలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు




## జిల్లా ఆటో జేఏసీకి నూతన అడహాక్ కమిటీ

- సంఘం బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలి : రాష్ట్ర నాయకులు

**(దుర్గం నగేష్ ,ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 19**

పెద్దపల్లి జిల్లా ఆటో జేఏసీ నూతన అడహాక్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొని ఆటో కార్మికుల సమస్యలు, సంఘం బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా జేఏసీని మరింత పటిష్టం చేయాలనే ఉద్దేశంతో నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా కన్వీనర్‌గా ఎనగందుల నాంపల్లి, జిల్లా కో-కన్వీనర్‌గా ఎస్కే జబ్బర్, రామగుండం నియోజకవర్గ కన్వీనర్‌గా ఎండి గౌస్, రామగుండం నియోజకవర్గ కో-కన్వీనర్‌గా మడిపెద్ద రమేష్, మంథని నియోజకవర్గ కన్వీనర్‌గా మట్ట నరసయ్య, పెద్దపల్లి నియోజకవర్గ కన్వీనర్‌గా యాదగిరి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఆటో కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమమే సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని, సంఘాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి జనగామ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐబి చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగూడాల సాయిలు, కరీంనగర్ జిల్లా ఇంచార్జి మద్దేల రాజేందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కట్ట రామ్‌కుమార్, నాయకులు నాగేశ్వరరావు, కాసిపేట రాజయ్య తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.



## వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

- ఆధ్యాత్మికత, దేశభక్తి ప్రతిబింబించేలా నిర్వహిస్తాం : డా. స్వరూప్ కిరణ్ గౌడ్

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 19**

హిందూ ఆధ్యాత్మికత, దేశభక్తి ఉట్టిపడేలా ఈ ఏడాది వినాయక నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డా. స్వరూప్ కిరణ్ గౌడ్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ్ కాచెం రమేష్ జీ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో హిందూ దేవాలయాలు, దేవతామూర్తులపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. అలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించరాదని ప్రభుత్వాన్ని కోరారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు దేశభక్తిని పెంపొందించే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో ప్రభుత్వ నియంత్రణలు, ఆంక్షలను సడలించి భక్తులు స్వేచ్ఛగా పండుగ నిర్వహించుకునేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

హిందూ పండుగలు దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా గణనీయమైన ఊతమిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్-ఎస్ఐఆర్ (౹ూ×=) ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించి, ఓటరు జాబితాలో అర్హులైన హిందూ ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేశంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ చొరబాటుదారుల విషయంలో చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఏజెన్సీ ఎస్సీల హక్కులను కాపాడాలి

- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు జేఏసీ వినతి
- స్థానిక రిజర్వేషన్లు పునరుద్ధరించి ప్రత్యేక విధానం రూపొందించాలని డిమాండ్

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 19**



ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) హక్కులు, జీవనా ధారాలు, అభివృద్ధిని పరిరక్షించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విధానం రూపొందించాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి (జేఏసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం శనివారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్సీలకు అమలులో ఉన్న స్థానిక రిజర్వేషన్లను తొలగించి జనరల్ కేటగిరీలో విలీనం చేయడం వల్ల తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దీనివల్ల స్థానిక ఉద్యోగాలు, విద్యా అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కూడా ఇబ్బందులు తలెత్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా, ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా పోడు భూములను సాగు చేసుకుంటున్న దళిత కుటుంబాలకు ఆ భూములపై పూర్తి హక్కులు కల్పించాలని, స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో వర్తించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సీల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమస్యను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు కూడా లేఖ రాసి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జేఏసీ ప్రతినిధులు మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ డెవలప్‌మెంట్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఆలంపూర్ ఎమ్మెల్యే సంపత్ కుమార్లను కలిసి ఏజెన్సీ ప్రాంత ఎస్సీల సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోద రమేష్, రాష్ట్ర కన్వీనర్ దుర్గం నగేష్, కుమ్మరి మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల ఈత చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

- మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ డిమాండ్

**నర్సంపేట రూరల్, జూలై 19, ప్రజా తీర్పు ప్రతినిధి**



వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుదరావుపేట గ్రామం లో గీత కార్మికులకు చెందిన ఈత చెట్లు నరికిన వారిపై ప్రభుత్వం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవా లని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్.చేశారు. బుధరావుపేట గ్రామ శివారు ధర్మరావు పేట రోడ్డులో కొంత మంది ముప్పై ఈత చెట్ల ను నరికి వేయడం జరిగింది. మోకుదెబ్బ స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో నరికిన ఈత చెట్లను గ్రామ గౌడ సంఘంసభ్యులతో కలిసి ఆదివారం పరి శీలించడం జరిగింది. ఈ సందర్భంగా మోకుదెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ రోడ్డు, చెరువు కట్టల వెడల్పు పేరుతో కొందరు, రియల్ ఎస్టేట్ పేరుతో మరి కొందరు తాటి, ఈత చెట్లను నరికి వేయడం, దహనాలు చేయడం జరుగుతుందన్నారు.దీని వల్ల గీత వృత్తి పై తర తరాలుగా ఆదారపడి గీత కార్మికుల ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.జిల్లావ్యాప్తంగా దాసరి పల్లి,ముగ్దంపు రం, పోనకల్లు,మల్లంపల్లి, లింగగిరి గ్రామాలలో తాటి, ఈతచెట్లనుభూస్వాములు, కాంట్రాక్టర్లు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు నరికి వేయడంజరుగుతుందన్నారు.చెట్లు నరికిన వారిపి అధికారులు నామమాత్రపు కేసులు పెట్టడం తో చెట్ల నరికివేత ఆగడం లేద న్నారు. ఇప్పటికైనా అబకారి శాఖ, పోలీస్ అధికారులు చెట్లు నరికిన వారిపై కేసులు నమోదు చేయడం తో పాటు గీత కార్మికు లకు నష్ట పరిహారం ఇప్పించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, బుదరావుపేట గౌడ సంఘం అధ్యక్షులు నారగాని పరమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు చిర్ర క్రాంతి కుమార్ గౌడ్, కారోబార్ మమ్మూరి మహేష్ గౌడ్, కార్యదర్శి వల్లపుదాసు తిరుపతి గౌడ్, డైరెక్టర్ లు బండి రాజు గౌడ్, సుధాగాని మురళి గౌడ్, బత్తిని కేశవులు గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్,పల్స రమేష్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, నారగని సమ్మయ్య గౌడ్, నారగని పెద్ద రమేష్ గౌడ్, నరగాని చిన్న రమేష్ గౌడ్, బండారి వెంకన్న గౌడ్, బొమ్మగాని శ్యామ్ గౌడ్, నారగాని పెద్ద వెంకటేశర్లు గౌడ్, మోడెం యాకయ్య గౌడ్ పాల్గొన్నారు.



## నీట్ టాపర్లను శాలువాతో సన్మానించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**బీర్పూర్ జులై 19 (ప్రజా తీర్పు )**

నీట్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీర్ పూర్ మండలానికి చెందిన విద్యార్థులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు. బీర్ పూర్ గ్రామానికి చెందిన మామిడి పెల్లి రిశ్వంత్, నర్సింలపల్లె గ్రామానికి చెందిన కొత్తవెల్లి జాహ్నవి నీట్ పరీక్షలో అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం గ్రామీణ విద్యార్థులకు ఆదర్శం: ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ఈ విజయం విద్యార్థుల నిరంతర కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా క్రమశిక్షణతో కష్టపడి చదివితే జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అనడానికి ఈ ఫలితాలే ఆదర్శమని పేర్కొన్నారు. వైద్య విద్య ద్వారా సమాజానికి, పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులు తమ కుటుంబానికి, జగిత్యాల జిల్లాకు మరియు తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజగోపాల్ రావు, బీర్ పూర్ సర్పంచ్ ఎలమట్ల హరీష్, నర్సింల పల్లె సర్పంచ్ సృజన సుషిన్, మారుతి, శ్రీనివాస్, తోట శ్రీనివాస్, రాజకుమార్, శేఖర్, రాంచేంద్రం, లక్ష్మణ్, తిరుపతి, సతీష్, తదితర సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



## ఏబీవీపీ నాయకుల అరెస్ట్

- క్యాంప్ ఆఫీస్ ముట్టడికి యత్నం, స్టేషన్‌కు తరలించిన పోలీసులు

**హుస్నాబాద్ జులై19 ప్రజా తీర్పు రవీందర్**

హుస్నాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి ఏబీవీపీ నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో నుండి వెళ్తుండగా అక్కడే వారిని అడ్డుకొని పోలీస్ వ్యాన్ లో ఎక్కిస్తుండగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ మరియు స్కాలర్ షిప్ లు ఇప్పించడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబుట్టారు. కాగా తెల్లవారుజాము నుండే పోలీసులు అడ్డుకొని దొరికిన వారిని దొరికినట్టుగా పోలీసు వ్యాన్ లో ఎక్కించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో ఆగ్రహించిన ఏబీవీపీ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ... ఫీజు రియంబర్స్ మెంట్ కోసం శాంతియుతంగా చేయడాన్ని పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు. వివిధ రకాలుగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం భావ్యం కాదన్నారు. పేద విద్యార్థులకు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లు ఇవ్వకపోవడం వల్ల వారి యొక్క భవిష్యత్తు అంధకారంగా మారిందని, అయినా కూడా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఫీజు రియంబర్స్ మెంట్ ను, స్కాలర్ షిప్ లను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ కు తరలించిన వారిలో హుస్నాబాద్ నగర కార్యదర్శి బత్తుల రాజు, సిద్దిపేట జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ చరణ్, నగర ఉపాధ్యక్షులు సంతోష్, అంజి ఉన్నారు.



## ఉచిత ఫిజియోథెరపీ శిబిరానికి అనూహ్య స్పందన

**హుస్నాబాద్ జులై 19 ప్రజాతీర్పు రవీందర్**

హుస్నాబాద్ పట్టణంలోని ఆపిల్ క్లినిక్ లో ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. దీంతో అనూహ్య స్పందన వచ్చిందని నిర్వహకుడు డా. అక్కు శ్రీనివాస్ తెలిపారు.ఈ శిబిరం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు మరియు జీవన పరిణామాల వలన వస్తున్న నొప్పులు నియంత్రణ కొరకు ఫిజియోథెరపీ వైద్యం ద్వారా ఎలా తగ్గించవచ్చో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై శిబిరంలో వివరించారు.శిబిరం ను స్థానిక మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పందిళ్ళ శంకర్,వైద్యులు డా.రాజన్న,డా.సప్త ఋషి,డా శ్రీనివాస్ ప్రారంభించారు.శిబిరం లో వైద్య సదుపాయాలు అందించిన డా.రాకేష్,డా.స్వప్న తో పాటు వారి మిత్ర బృందం పాల్గొన్నారు.రానున్న రోజుల్లో హుస్నాబాద్ ప్రాంతంలో అవసరమైన మేరకు అవగాహన కార్యక్రమాలు ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తాం అని నిర్వహకుడు డా. అక్కు శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.

## రీ-నీట్.. కష్టాలు రిపీట్

నీట్ పేపర్ లీకేజీతో కేంద్రం తిరిగి నిర్వహించిన రీ-నీట్‌తో కూడా విద్యార్థుల కష్టాలు ఆగడం లేదు. ఈనెల 16న రీ-నీట్ 2026 ఫలితాలు వెలువడగా, మార్కుల్లో పలు అవకతవకలు కన్పించడంతో విద్యార్థులు లబోదిబోమంటున్నారు. ముఖ్యంగా తాము ఆశించిన మార్కులకు, స్కోర్‌కార్డుల్లోని మార్కులకు ఎంతమాత్రం పొంతన లేదని పలువురు అభ్యర్థులు వాపోతున్నారు. నీట్‌లో 720 మార్కులకు 638 వస్తాయని ఫైనర్ ఆన్సర్ కీని బట్టి ఆశించానని, తీరా స్కోర్ కార్డులో 38 మాత్రమే వచ్చాయని ప్రతిభా త్రివేది అనే విద్యార్థిని వాపోయింది. ఆశించిన దానికి, వచ్చిన మార్కులకు ఐదో, పదో తేడా ఉండటం సహజమని, మరీ ఇంత వ్యత్యాసమా అని ఆమె ప్రశ్నించింది.

## టెక్నాలజీ దిగ్గజం శాంసంగ్ కీలక నిర్ణయం.. అమెరికాలో భారీగా ఉద్యోగాల కోత




ప్రముఖ టెక్నాలజీ దిగ్గజం శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ (ఝఎంబఅస్త్ర జశ్రీవషీతీశఱ ఎం) అమెరికా (ఖూూ) లో తన కా ర్య క లా పా ల ను పునర్వ్యవస్థీకరించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. న్యూజెర్సీ (చీవష జీవతీంవఎ) లోని తన శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ అమెరికా (ఎస్ఈఏ) ప్రధాన కార్యాలయాన్ని టెక్సాస్‌కు తరలించడంతో పాటు, పెద్ద ఎత్తున ఉద్యోగాల కోతను ప్రకటించింది. ఈ మార్పుల వల్ల వందలాది మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది. ప్రధాన కార్యాలయాన్ని న్యూజెర్సీలోని ఎంగిల్‌వుడ్ క్లిఫ్స్ నుంచి టెక్సాస్‌లోని ప్లానోకు తరలించే ప్రక్రియలో భాగంగా 739 ఉద్యోగాలపై ప్రభావం పడుతుందని శాంసంగ్ ధృవీకరించింది. వీరిలో ఎక్కువ మందికి టెక్సాస్‌కు మారేందుకు అవకాశం కల్పించగా.. ఆసక్తి చూపని వారిని విధుల నుంచి తొలగించారు. దీనికి అదనంగా టెక్సాస్‌లోని ప్లానో కార్యాలయంలో మొబైల్ విభాగంతో సహా సుమారు 100 మంది ఉద్యోగులను కూడా తొలగించినట్లు కంపెనీ అంతర్గత పత్రాల ద్వారా వెల్లడైంది. జూన్ 30న సంస్థ వ్యాప్తంగా ఉద్యోగాల కోత ఉంటుందని ఉద్యోగులకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. గత కొన్ని వారాలుగా 30 మందికి పైగా సీనియర్ సేల్స్, మార్కెటింగ్ సిబ్బంది తాము కంపెనీని వీడుతున్నట్లు లింక్డ్ఇన్‌లో పోస్టులు పెట్టారు. ఈ మార్పులపై శాంసంగ్ స్పందిస్తూ.. 'వివిధ బృందాలను ఒకచోటికి తీసుకురావడం ద్వారా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచేందుకు, మెరుగైన సహకార వాతావరణాన్ని సృష్టించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, ఏఐ ఎకోసిస్టమ్‌లో భాగం కావాలనే లక్ష్యంతోనే టెక్సాస్‌కు మారుతున్నాం' అని వివరించింది. ఇది ప్రపంచవ్యాప్త పునర్వ్యవస్థీకరణ కాదని, కేవలం అమెరికాలోని కార్యకలాపాలను ప్రస్తుత వ్యాపార ప్రాధాన్యతలకు అనుగుణంగా మార్చడమేనని స్పష్టం చేసింది.

## ఆయుష్మాన్ కార్డు ఉంటే సరిపోదు..




మీ దగ్గర ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ ఉందా? అయితే ఇది మీ కోసమే.. కేంద్ర ప్రభుత్వం 5లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తుంది కదా అని ధీమాగా ఉంటే.. ఆసుపత్రికి వెళ్లినప్పుడు ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయి. కేవలం కార్డు ఉంటేనే ఉచిత వైద్యం అందదు.. దానికి కొన్ని కఠినమైన రూల్స్ ఉన్నాయి. వాటి గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం.. దేశంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక కార్యక్రమాన్ని నడుపుతోంది. అదే ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకాలలో ఒకటైన దీని ద్వారా, అర్హులైన కుటుంబాలు సంవత్సరానికి రూ.5 లక్షల వరకు నగదు రహిత వైద్య ప్రయోజనాలను పొందుతాయి. అంతేకాకుండా 70 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లందరికీ మరో రూ.5 లక్షల ప్రత్యేక అదనపు కవరేజీని కూడా ప్రభుత్వం కల్పిస్తోంది. అయితే చాలామందికి ఈ పథకం నియమాలపై సరైన అవగాహన లేకపోవడం వల్ల ఆసుపత్రికి వెళ్లినప్పుడు ఇబ్బందులు పడుతున్నారు.



## క్రెడిట్ కార్డుతో బంగారం కొంటే ఏమవుతుంది..? ఈ రూల్స్ తెలియకపోతే జేబుకు చిల్లే..

చేతిలో డబ్బులు లేకపోయినా పండగకో, పెళ్లికో బంగారం కొనాలని ప్లాన్ చేస్తున్నారా? మీ దగ్గర ఉన్న క్రెడిట్ కార్డ్ ఉపయోగించి ఈజీగా గోల్డ్ షాపింగ్ చేయొచ్చు కదా అని ధీమాగా ఉన్నారా? అయితే ఆగండి.. మీ క్రెడిట్ కార్డుతో బంగారం కొనేముందు కొన్ని రూల్స్ తెలుసుకోకపోతే, మీరు నిలువునా మునిగిపోయే ప్రమాదం ఉంది. భారతీయులకు బంగారం అంటే కేవలం ఆభరణం మాత్రమే కాదు.. అదొక సెంటిమెంట్, అత్యంత నమ్మకమైన పెట్టుబడి. అందుకే చేతిలో డబ్బులు ఉన్నా లేకపోయినా.. పండగలు, పెళ్లిళ్ల సీజన్ వచ్చిందంటే చాలు ఏదో ఒక రూపంలో బంగారం కొనడానికి ఆసక్తి చూపిస్తారు. అయితే ఈ మధ్య కాలంలో చాలామంది చేతిలో నగదు లేనప్పుడు బంగారం కొనడానికి క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు. అసలు క్రెడిట్ కార్డ్ ద్వారా బంగారం కొనడం సాధ్యమేనా? ఒకవేళ కొంటే ఎలాంటి ఆర్థిక సమస్యలు తలెత్తుతాయి? అనే విషయాలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

### క్రెడిట్ కార్డుతో బంగారం కొనవచ్చా?

ఖచ్చితంగా కొనవచ్చు.. ప్రస్తుత రోజుల్లో దాదాపు అన్ని ప్రముఖ నగల దుకాణాలు, ఆన్‌లైన్ ఈ కామర్స్ సైట్లు క్రెడిట్ కార్డుల ద్వారా బంగారం కొనుగోలు చేయడానికి అనుమతిస్తున్నాయి. చేతిలో తక్షణమే నగదు లేని వారికి ఇదొక సులువైన మార్గంగా కనిపిస్తుంది. అయితే ఈ సౌకర్యం, పరిమితులు అనేవి మీరు వాడుతున్న క్రెడిట్ కార్డ్ కంపెనీ లేదా బ్యాంకును బట్టి మారుతుంటాయి.

### క్రెడిట్ కార్డుతో బంగారం కొనే ముందు ఈ 4 విషయాలు గమనించండి..

**పరిమితులు -- ప్రత్యేక నిబంధనలు:**

ప్రతి బ్యాంకుకు తమ క్రెడిట్ కార్డులపై బంగారం కొనుగోలు చేయడానికి కొన్ని స్వంత నియమాలు ఉంటాయి. పెద్ద మొత్తంలో బంగారం కొనుగోలు చేసేటప్పుడు మీ కార్డుపై ఉన్న రోజువారీ లేదా నెలవారీ ట్రాన్సాక్షన్ లిమిట్స్ ఏంటో ముందే తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**మర్చంట్ ట్రాన్సాక్షన్ ఛార్జీలు**

చాలా నగల దుకాణాలు క్రెడిట్ కార్డ్ స్వైపింగ్ కోసం 1 నుండి 2శాతం వరకు అదనపు మర్చంట్ ఫీజును కస్టమర్ల నుండే వసూలు చేస్తుంటాయి. దీనివల్ల మీరు కొనే బంగారం ధర మరింత పెరుగుతుంది.

**నో క్యాష్‌బ్యాక్ రూల్స్**

సాధారణంగా క్రెడిట్ కార్డులపై షాపింగ్ చేస్తే క్యాష్‌బ్యాక్ లేదా రివార్డ్ పాయింట్లు వస్తాయి. కానీ ప్రస్తుత కాలంలో చాలా బ్యాంకులు బంగారం కొనుగోళ్లపై రివార్డ్ పాయింట్లు లేదా క్యాష్‌బ్యాక్ ఆఫర్లను పూర్తిగా నిలిపివేశాయి.

# జస్ట్ రూ.210తో ప్రతి నెలా 5వేలు అకౌంట్‌లోకి.. కేంద్రం తెచ్చిన ఈ సూపర్ స్కీమ్ గురించి తెలుసా..?



ప్రైవేట్ ఉద్యోగాలు చేసేవారికి, రోజువారీ కార్మికులకు వృద్ధాప్యంలో పెన్షన్ అనేది ఒక పెద్ద కల. ప్రభుత్వ ఉద్యోగులలాగే రిటైర్మెంట్ తర్వాత తమకూ ఒక స్థిరమైన నెలవారీ ఆదాయం ఉంటే ఎంత బాగుంటుందో కదా అని ప్రతి ఒక్కరూ అనుకుంటారు. అలాంటి వారి కోసమే కేంద్ర ప్రభుత్వం అటల్ పెన్షన్ యోజన అనే సూపర్ హిట్ స్కీమ్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.. ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత పెన్షన్ రూపంలో ఆర్థిక భద్రత ఉంటుంది. కానీ దేశంలో మెజారిటీ ప్రజలు ప్రైవేట్ ఉద్యోగాలు, స్వయం ఉపాధి లేదా రోజువారీ కూలీలుగా అసంఘటిత రంగంలో జీవనం సాగిస్తున్నారు. ఇలాంటి వారికి వృద్ధాప్యంలో స్థిరమైన ఆదాయాన్ని అందించి, ఆర్థిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అటల్ పింఛను యోజన అనే అద్భుతమైన పథకాన్ని అమలు చేస్తుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఈ స్కీమ్‌లో నిర్దిష్ట కాలం పాటు చిన్న మొత్తాల్లో పెట్టుబడి పెడితే.. 60 ఏళ్లు నిండిన తర్వాత నెలకు గరిష్టంగా రూ.5000 వరకు ఖచ్చితమైన పెన్షన్ పొందవచ్చు.

### అర్హతలు ఎవరికి ఉన్నాయి?

అటల్ పెన్షన్ యోజనలో చేరాలనుకునే దరఖాస్తుదారులు ఈ అర్హతలను కలిగి ఉండాలి. దరఖాస్తుదారు తప్పనిసరిగా భారతీయ పౌరుడై ఉండాలి. కనీస వయస్సు 18 సంవత్సరాల నుండి గరిష్టంగా 40 సంవత్సరాల లోపు ఉండాలి. దరఖాస్తుదారుడికి ఏదైనా బ్యాంకు లేదా పోస్టాఫీసులో యాక్టివ్ సేవింగ్స్ ఖాతా ఉండాలి. సదరు బ్యాంక్ ఖాతాకు ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ తప్పనిసరిగా లింక్ అయి ఉండాలి.

వీరికి ఈ పథకం వర్తించదు.. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. అక్టోబర్ 1, 2022న లేదా ఆ తర్వాత ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లించి ఉంటే, వారు ఈ అటల్ పెన్షన్ యోజన పథకంలో చేరడానికి అర్హులు కారు. ఈ పథకం పూర్తిగా పన్ను పరిధిలోకి రాని, తక్కువ ఆదాయ వర్గాల అసంఘటిత రంగ కార్మికుల కోసం ఉద్దేశించబడింది.

### నెలకు ఎంత పెట్టుబడి పెట్టాలి?

ఈ పథకంలో ప్రీమియం మొత్తం.. మీరు చేరే వయస్సు, రిటైర్మెంట్ తర్వాత మీకు కావాల్సిన పెన్షన్ మొత్తంపై ఆధారపడి ఉంటుంది. ఈ స్కీమ్‌లో కనీసం 20 సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. 18 ఏళ్ల వయస్సులో చేరితే: 60 ఏళ్ల తర్వాత నెలకు రూ.5,000 పెన్షన్ కావాలనుకుంటే.. వారు నెలకు కేవలం రూ. 210 మాత్రమే ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. 30 ఏళ్ల వయస్సులో చేరితే: అదే నెలకు రూ. 5,000 పెన్షన్ కోసం, కాస్త వయస్సు పెరిగింది కాబట్టి నెలవారీ ప్రీమియం రూ. 577 గా ఉంటుంది.

### అప్లై చేయడం ఎలా?

అటల్ పెన్షన్ యోజనలో నమోదు చేసుకోవడం చాలా సులభం. ముందుగా మీ సేవింగ్స్ ఖాతా ఉన్న బ్యాంకు శాఖను లేదా పోస్టాఫీసును సందర్శించి సంబంధిత అధికారిని సంప్రదించాలి.

# రోహిత్ లా జవాబ్

- శతకంతో విమర్శలకు చెక్ పెట్టిన హిట్‌మ్యాన్
- అయినా భారత్‌కు తప్పని ఓటమి
- మూడో వన్డేలో ఇంగ్లండ్ గెలుపు.. 2-1తో సిరీస్ సొంతం

తన ఫామ్‌పై విమర్శలకు, రిటైర్మెంట్‌పై వస్తున్న ఊహాగానాలకు హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ (110 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్సర్లతో 138) ఒక్క ఇన్నింగ్స్‌తో చెక్ పెట్టాడు. లార్డ్స్ గడ్డపై ఖతర్నాక్ సెంచరీతో కదం తొక్కి తన బ్యాట్ పవర్ తగ్గలేదని నిరూపించాడు. 39 ఏండ్ల రోహిత్ వన్డేల్లో 34వ శతకంతో విజృంభించినా..కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (84 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్‌తో 77), కింగ్ కోహ్లీ (60 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 74) మెరిసినా పేస్ లీడర్ బుమ్రా లేని బౌలింగ్ బృందం వైఫల్యం భారత్‌ను ముంచింది. ఆదివారం జరిగిన మూడో వన్డేలో భారత్ 27 పరుగుల తేడాతో ఇంగ్లండ్ చేతిలో ఓడి 1-2తో సిరీస్ కోల్పోయింది. ఆతిథ్య జట్టు ఇచ్చిన 388 పరుగుల రికార్డు ఛేదనలో ఓవర్లన్నీ ఆడిన టీమిండియా 360/7 స్కోరు మాత్రమే చేయగలిగింది. సామ్ కరన్ (4/75) భారత్‌ను దెబ్బకొట్టాడు. తొలుత . బెన్ డకెట్ (135 బంతుల్లో 18 ఫోర్లు, 1 సిక్స్‌తో 141) భారీ శతకంతో ఆకట్టుకోవడంతో ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 387/3 స్కోరు చేసింది. జాకబ్ బెథెల్ (91), జో రూట్ (74 నాటౌట్), జోస్ బట్లర్ (13 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 41 నాటౌట్) సత్తా చాటారు. బెథెల్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కగా.. రూట్ ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు.



### రో'హిట్' కొట్టినా..

రోహిత్ అద్భుత సెంచరీ సహా టాప్-3 బ్యాటర్లు సత్తా చాటినా లక్ష్యం మరీ పెద్దది కావడంతో భారత్ గమ్యాన్ని ముద్దాడలేకపోయింది. కొత్త బంతితో ఆర్చర్, అట్కిన్సన్ కట్టడి చేయడంతో తొలి 5 ఓవర్లలో 17 పరుగులే వచ్చాయి. ఫస్ట్ బౌలింగ్ ఛేంజ్‌గా ఎనిమిదో ఓవర్లో బంతిని అందుకున్న జోష్ టంగ్‌కు రోహిత్ రెండు ఫోర్లు, సిక్స్‌తో స్వాగతం పలికి ఒక్కసారిగా గేర్ మార్చాడు. కరన్ వేసిన 11వ ఓవర్లో రోహిత్ 4,6తో మరింత జోష్ పెంచగా.. కెప్టెన్ శుభ్‌మన్ కూడా క్రమ తప్పకుండా బౌండరీలు కొడుతూ ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. మధ్యలో కాస్త నెమ్మదించినా అట్కిన్సన్ బౌలింగ్‌లో వరుసగా రెండు ఫోర్లు కొట్టిన రోహిత్ 50 బంతుల్లో అర్ధ శతకం అందుకున్నాడు. విల్ జాక్స్ ఓవర్లో భారీ సిక్స్ కొట్టిన గిల్ కాలు కండరాలు పట్టేయంతో ఇబ్బంది పడ్డాడు. మూడు ఓవర్ల తర్వాత అతను ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో వికెట్ల ముందు దొరికిపోవడంతో తొలి వికెట్‌కు 147 రన్స్ పార్ట్‌నర్‌షిప్ ముగిసింది. అయినా ఇన్‌ఫామ్ బ్యాటర్ విరాట్ క్రీజులోకి వచ్చిన తర్వాత ఛేజింగ్‌కు జోష్ వచ్చింది. కోహ్లీ తోడవ్వగానే మరింత ఉత్సాహం తెచ్చుకున్న రోహిత్.. టంగ్ వేసిన 28వ ఓవర్లో రెండు సిక్సర్లతో స్టేడియాన్ని హోరెత్తించాడు. రషీద్ బౌలింగ్‌లో ఫోర్ కొట్టి శతకం పూర్తి చేసుకోవడంతో లార్డ్స్ బాల్కనీలోని కోచ్ గంభీర్ సహా భారత జట్టంతా చప్పట్లతో అతడిని అభినందించింది. రోకో ద్వయం వరుస బౌండరీలు కొడుతూ ముందుకెళ్లగా 38 ఓవర్లకు స్కోరు 250 దాటడంతో భారత్ గెలుపు దిశగా సాగింది. కానీ, బెథెల్ వేసిన తర్వాతి ఓవర్లో భారీ సిక్స్ కొట్టిన రోహిత్ మరో షాట్‌కు ప్రయత్నించి క్లీన్ బౌల్డ్ అవ్వడంతో రెండో వికెట్‌కు 113 పార్ట్‌నర్‌షిప్ ముగిసింది. చివరి 10 ఓవర్లలో భారత్‌కు 121 రన్స్ అవసరం అవగా.. క్రీజులో కోహ్లీ ఉండటంతో భారత్ ఆశలు కోల్పోలేదు. జాక్స్ వేసిన 42వ ఓవర్లో రెండు సిక్సర్లు కొట్టిన విరాట్ జట్టులో గెలుపు నమ్మకం పెంచాడు. కానీ, చివర్లో ఇంగ్లిష్ టీమ్ అద్భుతంగా బౌలింగ్ చేసింది. 44వ ఓవర్లో ఇషాన్ (14), వైస్ కెప్టెన్ అయ్యర్ (0)ను పెవిలియన్ చేర్చిన సామ్ కరన్ తన తర్వాతి ఓవర్లోనే కోహ్లీని బ్రూక్ క్యాచ్‌తో వెనక్కిపంపి టీమిండియాను దెబ్బకొట్టాడు. రాహుల్ (12), అక్షర్ (2) నిరాశపరచడంతో భారత్‌కు ఓటమి తప్పలేదు.

### డకెట్ భారీ సెంచరీ

తొలుత ఆతిథ్య బ్యాటర్లు పోటీపడి పరుగుల మోతెక్కించడంతో ఇంగ్లండ్ భారీ స్కోరు చేసింది. మోకాలి గాయం కారణంగా బుమ్రా దూరం అవ్వడంతో బలహీనంగా మారిన భారత బౌలింగ్‌ను ఇంగ్లిష్ టీమ్ ప్లేయర్లంతా ఓ ఆటాడుకున్నారు. ఓపెనర్లు డకెట్, బెథెల్ తొలి వికెట్‌కు 192 రన్స్ జోడించి భారీ స్కోరుకు బాటలు వేశారు. రూట్ తన అద్భుత ఫామ్‌ను కొనసాగిస్తూ ఈ సిరీస్‌లో వరుసగా మూడో హాఫ్ సెంచరీ సాధించగా చివరోబట్లర్ భారీ షాట్లతో విరుచుకుపడటంతో ఇంగ్లిష్ టీమ్ లార్డ్స్‌లో అత్యధిక స్కోరు సాధించింది.

**సంక్షిప్త స్కోర్లు**

**ఇంగ్లండ్: 50 ఓవర్లలో 387/3 (డకెట్ 141, బెథెల్ 91, ప్రసిద్ధ్ 2/69).**

**భారత్: 50 ఓవర్లలో 360/7 (రోహిత్ 138, గిల్ 77, కరన్ 4/75)**

# రైతులను ప్రేమించే వారందరికీ నచ్చుతుంది

- ఈనెల 24 న హే చికీతా సినిమా విడుదల
- సినీ దర్శకులు ధన్ రాజ్ లెక్కల వెల్లడిలి

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 19.**




రైతులను ప్రేమించే వారందరికీ మేము తీసిన "హే చికీతా" సినిమా నచ్చుతుందని రచయిత, దర్శకులు ధన్ రాజ్ లెక్కల అన్నారు. సుందరకాండ మోషన్ పిక్చర్స్, అమరావతి మూవీ మేకర్స్ పథకం పై ధన్ రాజు లెక్కల దర్శకత్వంలో, గరుడ వేగా అంజి, అశోక్ ఆర్ఎన్ఎస్ నిర్మాణ సారథ్యంలో తెరకెక్కిన చిత్రం "హే చికీతా" అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుశీటుందని దర్శకుడు తెలిపారు. ఆదివారం హీరో అభినవ్ మణికంఠ, హీరోయిన్ దివిజా ప్రభాకర్, నటులు అంజిమామ, జబర్దస్త్ అజయ్, అశోక్ వర్ధన్, సాయి, క్రాంతిలతో కలిసి రచయిత,దర్శకులు ధన్ రాజ్ జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ సినిమా గురించి వివరించారు. అభినవ్, దివిజా ప్రభాకర్, తన్మయి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమా గ్రామీణ వాతావరణం నేపథ్యంలో సాగుతుందని... వ్యవసాయం చేసే రైతుకు ఇంకొక రైతు పెళ్లి చేసుకోవడానికి పిల్లనివ్వక పోవడం, వ్యవసాయాన్ని చిన్న చూపు చూడకూడదనే కాన్సెప్ట్ తోపాటు ఫ్యామిలీ, ఎంటర్టైన్మెంట్, లవ్,యువతకు సందేశమిచ్చే రీతిలో చిత్రాన్ని రూపొందించామని తెలిపారు.జగిత్యాల జిల్లాలోని నాగునుర్ లచ్చక్కపేట, అల్లీపూర్, సారంగాపూర్, బీరుపూర్, జగిత్యాల టౌన్ తదితర ప్రాంతాల్లో నెల రోజుల పాటు ఈ సినిమా షూటింగ్ చేసి పూర్తి చేశామన్నారు. జగిత్యాల జిల్లాలో సినిమా షూటింగులకు అనుకూలమైన మంచి లొకేషన్లు ఉన్నాయన్నారు. ఐదుగురు యువకులైన పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఇందులో నటించి మెప్పించారని తెలిపారు. చిత్ర హీరో అభినవ్ మణికంఠ, హీరోయిన్ దివిజా ప్రభాకర్ లు మాట్లాడుతూ రైతు నేపథ్యంలో సాగిన ఈ సినిమాలో ఫన్, లవ్, ఎంటర్టైన్మెంట్ తో పాటు యువత ఏదో ఒక మంచి పని చేయవచ్చనే చక్కటి కాన్సెప్ట్, గ్రామీణ ప్రాంత నేపథ్యంలో సాగె ఈ సినిమా అందరికి నచ్చుతుందని తెలిపారు.చిన్న సినిమా అని చూడకుండా సకుటుంబ సపరివారంతో చూసి అందరించాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాగునుర్ లచ్చక్కపేట ప్రజల సహకారంతో షూటింగ్ సాఫీగా జరిగిందని, చిత్రాన్ని చూసి అందరించాలని కోరారు. కథ, మాటలు, పాటలు, సంగీతం, ఫోటో గ్రఫీ చిత్రనికి హైలెట్ గా నిలుస్తాయని ధన్ రాజ్ అన్నారు. గరుడవేగా అంజి ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డారని, హేచికీతా సినిమాలో నటించిన నటీ, నటులు, సాంకేతిక వర్గానికి, చిత్ర షూటింగుకు సహకరించిన జగిత్యాల పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు, అధికారులు, ఉద్యోగులకు, మీడియా మిత్రులకు చిత్ర యూనిట్ పక్షాన ధన్ రాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఐతే ఈ చిత్రంలో జగిత్యాలకి చెందిన జబర్దస్త్ అజయ్ ,మై విలేజ్ షో అంజిమమా,డ్యాన్సర్ రాకేష్, కొత్తపల్లి శ్రీను, సంధ్యారాణి,అలేఖ్య, పోలీస్ మల్లయ్య, లెక్కల నారాయణ లు నటిస్తుండగా, మాణిదీప్ రావు,రఘులు అసిస్టెంట్ డైరెక్టర్లుగా వ్యవహారించారని తెలిపారు. సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్, ఎడిటర్ బలగం మధు, కోరి?యోగ్రాపర్ గా ఈశ్వర్ పెంటి వ్యవహరించిన "హే చికీతా" సినిమాను జూలై 24 న థియేటర్లలో విడుదల చేస్తున్నామని దర్శకుడు ధన్ రాజ్ లెక్కల తెలిపారు.



## 'కొరియన్ కనకరాజు' సెకండ్ సింగిల్ 'రాసా గుమ్మాడి' వచ్చేసింది.. వరుణ్ తేజ్ మాస్ స్టెప్స్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరికొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు'తో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రానున్న ఈ హారర్-కామెడీ సినిమాని యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ మూవీ పోస్ట్-ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్, ఫస్ట్ సింగిల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రం నుంచి సెకండ్ సింగిల్ 'రాసా గుమ్మాడి' వచ్చేసింది. ఈ పాటను ఆదివారం నాడు అనంతపురంలో అభిమానుల సమక్షంలో విడుదల చేశారు. ఎస్. థమన్ స్వరపరిచిన ఈ ఎనర్జిటిక్ ఫోక్ సాంగ్ అదిరిపోయింది. నల్గొండ గద్దర్ గాత్రం, కాసర్ల శ్యామ్ సాహిత్యం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణ కానుంది.



## వందకోట్లు ఇచ్చినా అందులో చేరను

'సోషల్ మీడియాకు దూరంగా ఉండటం వల్ల ప్రాణం హాయిగా ఉంది' అంటున్నారు కేరళ సోయగం ఐశ్వర్య లక్ష్మి. తాజా ఇంటర్వ్యూలో తాను చేస్తున్న సినిమాల గురించి, సోషల్ మీడియా గురించి ఆసక్తికరంగా మాట్లాడారామె. 'ఒకప్పుడు సోషల్‌మీడియాలో చురుగ్గా ఉండేదాన్ని. కానీ నా ఫొటోలు మార్ఫింగ్ చేసి, అసభ్యకరమైన కామెంట్లు పెట్టి కొందరు నన్ను బాధపెట్టారు. వాళ్ల వల్ల అంతా నన్ను ద్వేషిస్తున్నట్టు అనిపించేది. ఇప్పుడు సోషల్‌మీడియాకు దూరంగా, ప్రేక్షకులకు దగ్గరగా ఉంటున్నా. వందకోట్లు ఇచ్చినా మళ్లీ సోషల్ మీడియా జోలికి మాత్రం పోను' అంటూ తెగేసి చెప్పింది ఐశ్వర్య లక్ష్మి.



## ఉచిత మెగా వైద్య శిబిరం

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) జూలై 19**

వెల్జిపూర్ గ్రామంలో వంశీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగా డాక్టర్ నేరెళ్ల వంశీధర్ గౌడ్ (ఎండి) మరియు డాక్టర్ చేపూరి కపిల్ సాయి గౌడ్ (ఈ ఎన్ టి ) డాక్టర్లచే సుమారు 300 మంది గ్రామస్తులకు బీపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు వారికి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో పేద ప్రజలకు ఉచిత వైద్యసేవలు సేవలో అందించడం చాలా సంతోషం అన్నారు అనంతరం నేరెళ్ల వంశీధర్ గౌడ్ మాట్లాడుతూ తన అమ్మమ్మ స్వగ్రామం వెల్జిపూర్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషాన్ని ఇచ్చింది అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## శ్రీలంక మంత్రి హిందుమా సునిల్‌తో అధ్యయన బృందం భేటీ

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 19**

శ్రీలంక సంక్షోభం రాజకీయ ఆర్థిక పరిణామాల అధ్యయనం లొ భాగంగా ఈరోజు 19-7-2026న శ్రీలంక కల్చరల్ అఫైర్స్ శాఖ మంత్రి డాక్టర్ హిందుమా సునిల్ సెన్వి గారిని శ్రీలంక సెక్రెట్రేరియట్ కొలంబో భేటీ కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన శ్రీలంక కమ్యూనిస్ట్ పార్టీ జనతా విముక్తి పెరమున పార్టీ ఏర్పడిన నాటినుండి శ్రీలంక లో జరిగిన ఉద్యమ పరిణామాలు వివరించడం జరిగింది.1994 లొ ఆపార్టీ తన రాజకీయ పందా మార్చుకొని పార్లమెంటరి ప్రజాస్వామ్యం ఎన్నికల పందా ఎంచుకున్న తర్వాత ప్రధానం గా 2014లో నేటి శ్రీలంక అధ్యక్షులు అనురాకుమార దిశణాయకే పార్టీ బాధ్యత లు చేపట్టిన తర్వాత వివిధ అంశాలపై పోరాడుతూ గ్రామస్తాయినుండి పటిష్ట మైన నిర్మాణం చేసుకుంటూ దేశంలో ప్రజాస్వామిక శక్తులందరిని కలుపుకొని 2019లో నేషనల్ పీపుల్ పవర్ (జాతీయ ప్రజా శక్తి)కూటమి ని ఏర్పాటు చేసి పాత సాంప్రదాయ రాజకీయ శక్తులకు ప్రత్యామ్నాయంగా, సాధారణ ప్రజల చేతుల్లోకి అధికారాన్ని తీసుకురావడమే లక్ష్యం గా ఈ కూటమి పనిచేసింది అని చెప్పారు. 2024ఎన్నికల్లో "వ్యవస్థ మార్పు" అవినీతి రహిత శ్రీలంక "నినాదంతో రాజకీయ విలాసాలను తగ్గించి, ప్రజాధనాన్ని కాపాడుతామని వారు ఇచ్చిన హామీ తో మధ్యతరగతి, యువత తమకు తోడుగా నిలబడ్డారని తెలిపారు.ఈ భేటీ లో సీనియర్ జర్నలిస్ట్ లు దేవులపల్లి అమర్, మల్లేపల్లి లక్ష్మయ్య, తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ పాల్గొన్నారు.



## వర్షాలు కురవాలి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- వరుణ దేవా కరుణించయ్యా
- వర్షాల కోసం ధర్మపురి క్షేత్రంలో మంత్రి అడ్లూరి వరుణ యాగం

**(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జులై 19 :**

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వరుణ దేవుడు కరుణించాలని ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వరుణ యాగం నిర్వహించారు. ఈ యాగంలో పండితుల వేద మంత్రోచ్చరణాల మధ్య మంత్రి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల్లో వచ్చిన మార్పుల కారణంగా ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, వర్షాబావ నేపథ్యంలో సకాలంలో వర్షాలు కురియాలని ధర్మపురి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ధర్మపురి క్షేత్రంలో వర్షాల కొరకు వరుణ యాగం, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

## నైట్ రైడర్స్‌దే ఎంఎల్‌సీ ట్రోఫీ

మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ) నాలుగో సీజన్ టైటిల్‌ను లాస్ ఏంజెల్స్ నైట్ రైడర్స్ గెలుచుకుంది. ఆదివారం ముగిసిన ఫైనల్‌లో ఆ జట్టు వాషింగ్టన్ ఫ్రీడమ్‌ను ఒక్క పరుగు తేడాతో ఓడించి ఈ లీగ్‌లో తమ తొలి ట్రోఫీని దక్కించుకుంది. నైట్ రైడర్స్ మొదట 19.4 ఓవర్లకు 164 రన్స్‌కు ఆలౌట్ అయింది. ఛేదనలో పీనార్ (53), ఆండ్రీస్ గౌస్ (40) పోరాడినా వాషింగ్టన్ నిర్ణీత ఓవర్లలో గెలుపునకు ఒక్క పరుగు దూరంలో (163/9) నిలిచిపోయింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020